# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






కడప | సంపుటి:01 | సంచిక:106 | ఆదివారం | మార్చి 09, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Eluru Circulated at AndhraPradesh & Telangana




# వివేకా మరణం ఓ వింత కథ

-ఈ కథకు ముగింపు లేదిప్పుడే...
-శ్వాస వదిలేస్తున్న సాక్షులు...
-ఆరు సంవత్సరాలు కావస్తున్న అడుగు ముందుకు పడని వైనం
-అసలైన సాక్షులు అందనంత దూరం పోతుంటే...
-ఆధారాలు ఉన్నాయో లేదో నిగ్గు తేల్చని సీబీఐ,సిట్
-బాబాయ్ హత్యలో





2

అబ్బాయ్ అంటున్న టీడీపీ
-బాబాయ్ హత్య బాబు గారే చేయించారని అబ్బాయ్ అంటుంటే...
-అయినా అసలు హత్యకు ఆధారాలు అంతంత మాత్రమే
-హత్యల్లో కూడా అంతులేని కథలు అల్లుతుంటే...
-నిర్ధారించాల్సిన నిఘా వర్గాలు నిద్రాణంలో ఉన్నాయా..
-హస్తమించిన వివేకా ఆత్మకు శాంతి కలిగేదెన్నడో...





2

## ఆస్తులు పోయినా, ప్రాణాలు పోయినా కార్యకర్తలు పార్టీ జెండాను వదల్లేదు

-నాయకులు పార్టీ మారినా కార్యకర్తలు ఉక్కు సంకల్పంతో పార్టీతో ఉన్నారు
-పార్టీ శ్రేణులను వైసీపీ ప్రభుత్వం వేధించింది
-ప్రాణాలకు తెగించి పోరాడిన కార్యకర్తలకు కాకుండా వైసీపీ నేతలకు పనులు చేయాలా.?
-సంక్షేమ పథకాలు అందరికీ ఇస్తాం...పనులు, గౌరవం మాత్రం మా కార్యకర్తలకే ఇస్తాం
-డబ్బులకు లొంగో, కులపిచ్చితోనే అవతలి వారికి పనిచేస్తే కార్యకర్తల మనోభావాలు దెబ్బతింటాయి
-మార్కాపురంను జిల్లా చేస్తా, వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేస్తా
-మంచిపనులు చేసినప్పుడు మార్కాపురంలో శాశ్వతంగా ఎందుకు గెలవకూడదు?
-మార్కాపురం నియోజకవర్గ కార్యకర్తల సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

## పదేళ్లలో మహిళల భద్రతకు ప్రాధాన్యతనిచ్చాం: నరేంద్ర మోదీ

క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామన్న మోదీ


మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందన్న ప్రధాన మంత్రి

మహిళలు గ్రామీణ ప్రాంతాల ఆత్మగా అభివర్ణించిన నరేంద్ర మోదీ

న్యూఢిల్లీ: తమ ప్రభుత్వం మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చిందని, అందుకే అత్యాచారం వంటి క్రూరమైన నేరాల్లో మరణశిక్షను విధించేలా చట్టాలను సవరించామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మహిళల నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అన్నారు.అమ్మాయిలు ఆలస్యంగా ఇంటికి వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తుంటారని, కానీ అబ్బాయిల విషయంలోనూ అలాగే ప్రశ్నించాలని వ్యాఖ్యానించారు. మహిళల భద్రతకు ప్రాధాన్యతను ఇచ్చి, నిబంధనలు, చట్టాలను మార్చామని నరేంద్ర మోదీ అన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. దేశ ఆత్మ గ్రామీణ ప్రాంతాల్లో ఉందని గాంధీ చెప్పారని, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మగా భావిస్తున్నానని అన్నారు.ముస్లిం మహిళల జీవితాలను నిలబెట్టేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చామని గుర్తు చేశారు. మహిళల సారథ్యంలో ఎన్నో సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ఆయన అన్నారు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణుల ఆశీర్వాదం కలిగిన తాను ప్రపంచంలోనే అత్యంత ధనికుడినని వ్యాఖ్యానించారు.

# సంగీత స్వరాలంటే బడ్డీ కొట్టులో సరుకు అనుకొంటివా..?

-నీ పాటే పంచామృతమయితే ...
-ఈ పాడు పానులు ఏల చేసితివి..
-ఓ చెలి చెల్లి ముసుగులో చేసినవి.... తెలియవా..



-మన బాగోతం అందరికి తెలిసినా...
-ఎదుటి వారి బాగోతాలు కావాలా...
-పావలా కోసం ఎన్ని పుకార్లు పుట్టిస్తావే...
-పాట పాడితేనే పలుకుల వస్తాయా..
-సంగీతం అంటే ఏమిటో సరిగా తెలుసునా...
-రూపాయి కోసం రూపం మార్చితే సరిపోతుందా...
-ఎన్ని రూపాలు మార్చిన అసలు రూపం బైట పడుతుంది గా...
-తమరే స్వరగానార్చన చేసేది మరి...?
-తమరు చెబితినే స్వరాలు తెలుస్తాయి...
-ఓనమాలు రాకపోయినా ఒట్టి మాటలు లేల...
-అనులోమ విలోమాలు తెలియక పోయిన అప్రచ్ఛపు మాటలు కూడానా..
-వారిని అడిగితే ఏమి తెలుస్తుంది... కారులో షికారు కెళ్తే అన్నీ తెలిసాయి గా ...
-కూసేది ,చేసేది పాడు పనులు..పలుకులు మాత్రం ఎంత పద్దతి గానో...
-ఎందుకే చెలి ఈ పాపపు పనులు...
-ఇంకెంత మందిని పొట్టన పెట్టుకుంటావే...
-ఓ పాపిష్టి నీ పాపం పండక పాదనుకుంటున్నావా...
-ప్రియుడి కోసం పతి చేతే పుల్ ..గా ఇచ్చి పాడు పనులు చేయలేదా..
-ఓ కాలమా నీ మౌనం వెనక...?
-ఏమిటీ పోగాలం.. ఎందుకింత పాప కాలం...

2

## గుజరాత్ కాంగ్రెస్‌లో కొందరు బీజేపీ కోసం పని చేస్తున్నారు: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ:లోక్ సభలో ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తన గుజరాత్ పర్యటనలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ నాయకులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుజరాత్‌లో కొంతమంది కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే బీజేపీతో కలిసి పనిచేస్తున్నారని సంచలన ఆరోపణలు చేశారు. బీజేపీతో కలిసి పనిచేసే వారిని పార్టీ నుండి బహిష్కరిస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో మన బాధ్యతలను నెరవేర్చనంత వరకు అధికారం ఇవ్వాలని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో కాంగ్రెస్ పార్టీ రాణించాలంటే... కాంగ్రెస్ పార్టీలో ఉంటూ బీజేపీకి మద్దతిస్తున్న వారిని తొలగించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ ప్రజలు బీజేపీ 'బీ' టీంను కోరుకోవడం లేదని, సరైన ప్రత్యర్థి కావాలని కోరుకుంటున్నారని అన్నారు.

# వివేకా మరణం ఓ వింత కథ

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

వైఎస్ వివేకానంద రెడ్డి ఈ పేరు తెలుగు రాష్ట్రాలకు పరిచయం అక్కర్లేనిది పులివెం దుల పులి వైయస్ రాజశేఖర రెడ్డి తమ్ముడు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వైఎస్ కుటుంబ కథా చిత్రంలో వివేకాది చెరగని స్తానం.రాయలసీమ ప్రజల్లో వివేకాకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాంటి నేత దారుణంగా హత్య కాబడి ఆరు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా అది మిస్టరీ గా ఉందే తప్ప అడుగు ముందుకు పడని వైనం. ఆయన మరణం వైఎస్ కటుంభం లో పెను మార్పులని తీసుకొచ్చి ఆరని మంటలా రగిలి పోతూనే ఉంది.వైఎస్సార్ మరణాంతర పరిణామాలతో ఉభయ తెలుగు రాష్ట్రాలలో గొప్ప సానుభూతి వచ్చి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి స్థాపించిన పార్టీకి గుర్తింపు రావడం 2019 ఎన్నికల్లో భారీ మెజారిటీతో ముఖ్యమంత్రి కావడం జరిగింది. తదనంతర పరిణామాల నేపథ్యంలో వివేకా హత్య ఉదంతం వైఎస్ ఫ్యామిలీ కి మాయని మచ్చ తెచ్చి పెట్టింది. ఏ తల్లి, ఏ చెల్లి కొడుకు,అన్న ఆశయాల కోసం అలుపెరగని పోరాటం చేసి అకుంఠిత దీక్షలతో అనుకున్నది సాదించి అన్నను ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గా చూసిందో ఆ చెల్లి కూడా జగనన్నపై యుద్ధం మొదలు పెట్టింది. అయినా ఆ హత్య వెనుక ఉన్న మిస్టరీ అలగానే కొనసాగుతూ వస్తుంది. ఆయన హత్య వెనుక నారాసుర రక్త చరిత్ర అన్నారు నాడు నేడు ఆ చరిత్ర కు సంబంధించిన ఆనవాళ్లు దొరకలేదు బాబాయ్ హత్యలో అబ్బాయ్ పాత్ర ఉందని అంటూనే ఉన్నా అందుకు కూడా తగిన సాక్షాదారాలు ఉన్నాయో లేదో తెలియడం లేదు కానీ ఆ కేసులో ఉన్న సాక్షులు మాత్రం ఒక్కొక్కరు తనువు చాలిస్తున్నారు. కారణం ఏదయినా సరే వివేకా కేసులో సాక్షుల చావులు కేసు పరిష్కరించబడటం లో కొంత జాప్యానికి కారణం కాక తప్పలేదు..ఒక సారి వివేకా జీవిత విశేషాలు చూస్తే... వై.ఎస్.వివేకానందరె డ్డివై.ఎస్.వివేకానందరెడ్డి ఆంధ్రప్రదేశ్ 9వ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి తమ్ముడు, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి చిన్నాన్న. 1989, 1994 ఎన్నికల్లో పులివెందుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాడు.1999లో 90వేలు, 2004లో లక్షా పదివేల మెజార్టీలతో కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికయ్యాడు. 2009లో తాను ఎన్నికవుతూ వచ్చిన కడప లోక్ సభ స్థానాన్ని అన్న కొడుకు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి విడిచిపెట్టి, ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా ఎంపికయ్యాడు.2009 సెప్టెంబరు 2న నాటి ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖరరెడ్డి మరణించినప్పుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధిష్టానం మీద తిరుగుబాటు చేసి క్రమేపీ కాంగ్రెస్ పార్టీని విడిచిపెట్టి స్వంతంగా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేశాడు. ఆ సమయంలో వై.ఎస్.వివేకానందరెడ్డి కాంగ్రెస్ పార్టీలోనే ఉండిపోయాడు. నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడిన మంత్రిమండలిలో 2010 నవంబరు 30న వ్యవసాయ శాఖ మంత్రి పదవి స్వీకరించాడు.ఈ పరిణామాలు వివేకానందరె డ్డికీ, వై.ఎస్.జగన్మోహనరెడ్డి కుటుంబానికి మధ్య విభేదాలు తెచ్చిపెట్టాయి. 2011లో పులివెందుల శాసన సభ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తన వదిన, వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై. ఎస్. విజయమ్మపై పోటీచేశాడు. ఆ ఎన్నికల్లో వివేకా నందరెడ్డి 80వేల ఓట్ల తేడాతో ఓడిపోయాడు.అయితే కొన్నాళ్ళకు ఈ విభేదాలు ముగిశాయి. కాంగ్రెస్ పార్టీ వై.ఎస్.రాజశేఖరరెడ్డిని తమవాడని చెప్పుకుంటూనే, విమర్శిస్తోందన్న కారణంతో 2012లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశాడు.

అప్పుడు వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో చేరిన వివేకానందరెడ్డి మరణించేదాకా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాడు. 2019 ఎన్నికల్లో కడప పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీచేయనున్నాడని వార్తలు వెలువడ్డాయి. వివేకానందరెడ్డి 2019 ఎన్నికల్లో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ తరఫున ప్రచారం చేశాడు. వివేకానందరెడ్డి 2019 మార్చి 14 తేదీన చాపాడు మండలంలో ఎన్నికల ప్రచారం పూర్తిచేసుకుని పులివెందులలోని స్వగృహానికి చేరుకున్నాడు. మార్చి 15 తెల్లవారుజాము 5.30కి వివేకానందరెడ్డి ఇంటికి చేరుకున్న అతని పర్సనల్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి ఎంత ప్రయత్నించినా తలుపులు తెరవకపోవడంతో 6 గంటలకు వివేకానందరెడ్డి భార్య సౌభాగ్యమ్మకు ఫోన్ చేశాడు. ఉదయం 6.30 గంటలకు వెనుక డోర్ తెరచి ఇంటిలోకి వెళ్ళి చూడగా రక్తపు మడుగులో వివేకానందరెడ్డి మృతదేహం కనిపించింది.

ఆపైన పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని తరలించారు. కుమార్తె డాక్టర్ సునీత కోరిక మేరకు ఆమె వచ్చేవరకూ ఆగి సాయంత్రం 4 గంటలకు ఆమె పర్యవేక్షణలో స్థానిక ఆసుపత్రుల వైద్యులు, రిమ్స్ వైద్య నిపుణులు పోస్టుమార్టం నిర్వహించారు. మార్చి 16 తేదీ ఉదయం పులివెందులలో వివేకానందరెడ్డి తండ్రి వై.ఎస్.రాజా రెడ్డి సమాధి పక్కనే ఖననం చేశారు. వివేకానందరెడ్డి గుండెపోటుతో మరణించాడని వార్తలు వచ్చాయి. తర్వాత ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు ఇది సహజ మరణం కాదనీ, హత్యని పేర్కొన్నారు. 2019 మార్చి 15వ తేదీ సాయంత్రం చేసిన పోస్టుమార్టంలో వివేకానంద రెడ్డి మృతదేహం మీద 7 కత్తిపోట్లు ఉన్నాయనీ, మెడ మీద, వెనుక, చేతి మీద, తొడ మీద బలమైన గాయాలు ఉన్నాయనీ తేలింది. ఆ వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తుకు ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటుచేసింది.కడప అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ సిట్‌కు నేతృత్వంలో సిట్ కింద ఐదు దర్యాప్తు బృందాలు పనిచేస్తున్నాయి. వీటన్నిటినీ నాటి సీఐడీ ఛీఫ్ అమిత్ గార్గ్ పర్యవేక్షణ చేసారు.ప్రస్తుత సిబిఐ సీజీప్



వైఎస్ వివేకా హత్య కేసులో మరణించిన ఆరుగురు కీలక సాక్షులు

ప్రవీణ్ సూద్ పరిశీలినలో ఉంది. దర్యాప్తులో భాగంగా గతంలో పలువురిని సిట్ బృందం అరెస్టులు చేసింది

అయితే ఒకరి తరువాత ఒకరు గా వివేకా హత్య కేసులు సాక్షిగా ఉన్న ఆరుగురు మృతిపైన అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.... శ్రీనివాస్ రెడ్డి, కువైట్ గంగాధర్ రెడ్డి, వైఎస్ అభిషేక్ రెడ్డి, నారాయణ, శంకర్ రెడ్డి, వాచ్‌మెన్ రంగన్న.. ఇలా ఆరుగురు వివేకా హత్య కేసులో సాక్షులు.. రంగన్న మృతిలో హై ప్రొఫెషనల్ మర్డర్ గా అనుమానం ఉందంటూ అధికార పార్టీ నుండి పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. ఇదే తరహాలో కడప ఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ కూడా వివేకా హత్య కేసులో సాక్షుల మరణం వెనుక ఏదో ఉందని విచారణ చేపడతామని తెలపడం తెలుగు రాష్ట్రాల లో ఇప్పుడు వివేకా కేసు మరింత ఉత్కంఠత రేపుతోంది.

ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఎన్నో రాజకీయ హత్యలు జరిగినా వాటిలో సాక్షులు ఉండటం శిక్షలు పడటం సాధారణంగా జరిగిపోయాయి .కానీ నాటి పరిటాల రవి హత్య, నేటి వివేకా హత్య కు సంబంధించి ఏళ్ల తరబడి కొనసాగుతూ ఉండటం సాక్షుల మరణాలతో అధికార ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు ప్రత్యారోపనలతో ప్రజల్లో కొంత అసహనం కనబడుతుంది. ఏది ఏమయినా ఈ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థలో స్వేచ్ఛ అనేది మరింత ఎక్కువ కావడం కూడా ప్రజాజీవనానికి కొంత ప్రమాదం గా పరిగ ణించాల్సి వస్తోంది

## ఆస్తులు పోయినా, ప్రాణాలు పోయినా

# కార్యకర్తలు పార్టీ జెండాను వదల్లేదు

ప్రజాభూమిప్రతినిధి,మార్కాపుం:-

ఆస్తులు పోయినా కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ జెండాను 43 ఏళ్లుగా భుజాన వేసుకుని మోస్తున్నారని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నాయకులు పార్టీ మారినా కార్యకర్తలు మాత్రం ఉక్కు సంకల్పంతోనే పార్టీతోనే ఉన్నారని తెలిపారు. ఇబ్బందులు పెడితే చెల్లాచెదురు అవుతామని మొన్నటి ఎన్నికల్లో ప్రత్యర్థులు చాలా ఇబ్బందులు పెట్టారని, అయినా భయపడ కుండా నిలబడి చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రైక్ రేట్‌తో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారన్నారు. పార్టీ విజయం వెనక కార్యకర్తల కష్టం ఉందన్నారు. మార్కాపురంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం చంద్రబాబు నాయుడు కార్యక్రమం అనంతరం నియోజకవర్గ కార్యక ర్తలతో విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నారు. వెలుగొండను పూర్తి చేస్తా...మార్కాపురంను జిల్లా చేస్తామా ర్కాపురం నియోజకర్గం టీడీపీకి ఏకపక్షంగా గెలిచే నియోజ కవర్గం కాదు. ఒకసారి గెలుస్తున్నాం...మరోసారి ఓడిపోతున్నాం. అలా కాకుండా ప్రతిసారీ గెలుచుకునేలా చేసే మీ చేతుల్లో, ఎమ్మెల్యే చేతుల్లోనే ఉంది. మార్కాపురంను జిల్లా చేస్తా, వెలుగొండ ప్రాజెక్టును పూర్తిచేస్తా. ఆ అవకాశం నాకు భగవంతుడు కల్పించాడు. ఇచ్చాడు.

పోలవరం నుంచి నీళ్లు బనకచర్లకు తీసుకొస్తాం. కృష్ణా నీళ్లు, గోదావరి నీళ్లు తీసుకునే అవకాశం ఒక్క వెలుగొండకే ఉంది. ఇన్ని మంచిపనులు చేసినప్పుడు మార్కాపురంలో శాశ్వతంగా ఎందుకు గెలవకూడదు.? ప్రజల సమస్యలు తీర్చడానికి రాజకీయాల్లోకి రావాలి 'పర్య టనలకు వెళ్లిన సమయంలో పార్టీ కార్యకర్తలతో సమావేశమ వ్వాలని నిర్ణయించుకున్నాను. మొన్న జీడీ నెల్లూరులో ఇప్పుడు మీతో సమావేశయ్యాను. అందరికీ పార్టీనే సుప్రీం. పార్టీ చేసిన నిర్ణయాన్ని రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి నాయకత్వం వరకు పాటించాలి. గతంలో ఎన్నోపార్టీలు వచ్చాయి...కనుమరుగు అయ్యాయి. కానీ 43 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఒడిదుడుకులను తట్టుకుని టీడీపీ నిలబడింది. ఇలాంటి గౌరవం ఏ పార్టీకీ దక్కదు. కేంద్రంలో 3 సార్లు ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించాం. ఒక ప్రాంతీయ పార్టీకి అధినేతగా ఉండి ఎన్టీఆర్ దేశ రాజకీ యాలను శాసించారు. రాజకీయాల్లోకి తిట్టుకోవడానికి, దూషించుకోవడానికి రాకూడదు... పాలనలో పోటీపడి ప్రజల సమస్యలు తీర్చి జీవనప్రమాణాలు పెంచడానికి పని చేయాలి. పార్టీ శ్రేణులను గత ప్రభుత్వం శత్రువుల మాదిరి వేధించింది.

ఎవరు తప్పు చేసిన ప్రజాకోర్టులో దోషులుగా నిలబడతారనేదానికి మొన్నటి ఎన్నికలే నిదర్శనం.' అని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై అవగాహన అవసరం2024 ఎన్నికల సమయంలో నేను వేసిన ప్రతి అడుగు పార్టీ సునాయాసంగా గెలవాడానికి పని చేసింది. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రం కష్టాల నుంచి అధిగ మించాలంటే కేంద్రం మద్ధతు ఉండాలని నిర్ణయించు కున్నాం. నేను, పవన్ కళ్యాణ్ రాష్ట్రం వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని కేంద్రం సాయంతో బయటకు తీసుకొచ్చాం...పూర్తిగా కోలుకోలేదు. గత రూ.10 లక్షల కోట్ల అప్పులు, రూ.1.15 లక్షల కోట్ల బకాయిలు పెట్టి వెళ్లింది. అప్పులు తీర్చాలి..వాటికి వడ్డీలు చెల్లించాలి. 9 నెలలుగా రాత్రింపగలు కష్టపడితే నెలకు జీతాలు, పెన్షన్లు ఇవ్వగలుగుతున్నాం. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలపై శ్రేణులు అవగాహన పెంచుకోవాలి. ఎన్నికలు వస్తూనే ఉంటాయి. ఏ ఎన్నికలో గెలవకపోయినా పరపతి తగ్గిపో యిందని ఎదుటివాళ్ల అసత్యప్రచారం చేస్తారు. పట్టభద్రుల ఎన్నికల్లో ఎప్పుడూ పోటీ చేయలేదు...2023లో పోటీ చేసిన 3 స్థానాల్లో విజయం సాధించాం.

ఆ ప్రభావం 2024 ఎన్నికల్లో బలంగా చూపించింది. మొన్నటి ఎన్నికల్లో మేం వేసిన ప్రతి అడుగు కలిసొచ్చింది. నాయకులు పార్టీ మారినా కార్యకర్తలు సంకల్పంతో ఉన్నారు'2004, 2019లో గెలిచి ఉంటే రాష్ట్ర స్థితిగతులు మరో విధంగా ఉండేవి. ఆ రెండు ఎన్నికల్లో అతి విశ్వాసంతోనే ఓడిపోయాం.

మీ శరీరంలో ప్రతి రక్తంబొట్టు పసుపురంగుగానే ఉంటుంది. నరనరాల్లో పార్టీపై గౌరవం, సిద్ధాంతాలు జీర్ణించుకుపోయాయి. నాయకులు పార్టీ మారినా నా కార్యకర్తలు మాత్రం అడుగు కదపకుండా ఉక్కు సంకల్పంతో ఉంటారు. ప్రజలు మన గురించి ఏం ఆలోచిస్తున్నారో అంచనా వేసుకోవాలి. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో 2029 ఎన్నికల గురించి ఇప్పటి నుంచే ఆలోచిస్తారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అనివార్యం. ప్రజలు మనతో ఉంటే ఏమైనా చేయొచ్చు...లేదంటే ఇబ్బందులు పడతాం. ప్రజల సమస్యలు పరిష్కారంలో నాయకులు అప్రమత్తంగా ఉండాలి. అప్పెజెప్పిన పనులు సమర్థవంతంగా చేసేవారిని పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను.' అని అన్నారు. నా చుట్టూ తిరిగితే పదవులు రావుపార్టీపై విశ్వాసంతో కోటిమంది పార్టీ సభ్యులు అయ్యారు. టెలీకాన్ఫరెన్స్ ద్వారా కూడా మీతో మాట్లాడొచ్చు...కానీ ఆ ఆప్యాయత, అనుబంధం కనబడదు. మిమ్మల్ని ఎదురుగా చూస్తూ మాట్లాడుతుంటే నాకు సంతోషంగా ఉంటుంది. బీసీలు, మాదిగలు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి పైకి తీసుకొచ్చింది టీడీపీనే. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలి. నా చుట్టూ తిరిగితే పదవులు రావు.

మొహమాటం లేకుండా చెప్తున్నా...క్షేత్రస్థాయిలో పనిచేసి ఫలితాలు సాధించే వారిని నేరుగా గుర్తు పెట్టుకుంటా. త్వరలో వాట్సాప్ విధానం తీసుకొస్తాం...అందులో ఎమ్మెల్యే, ఎంపీ కాకుండా నేరుగా పార్టీకి పనిచేసిన వారు కూడా మీ ప్రొఫైల్ గురించి చెప్పుకోవచ్చు. నిర్ణయం మాత్రం పార్టీ అధ్యక్షుడిగా, కుటుంబ పెద్దగా నాదే ఉంటుంది. నాయకులు మీ కుటుంబం, బంధువులను చూసుకుంటే నిజమైన కార్యక ర్తలను ఎవరు చూసుకుంటారు? కార్యకర్తల మనోభావాలు దెబ్బతీయొద్దువైసీపీ నేతలతో లాలూచీ పడితే ఊరుకునేది లేదని ఇటీవలే చెప్పాను.

దీనికి వైసీపీ వాళ్లు గింజుకుంటున్నారు. మీ పార్టీతో మా పార్టీ నేతలు లాలూచీ పడాలా.? ప్రాణాలు పోగొట్టుకున్న మా కార్యకర్తలకు కాకుండా మీకు పనులు చేయాలా.? లాలూచీ పడేవారిపట్ల సహించను. డబ్బులకు లొంగి, కులపిచ్చితోనే వైసీపీ వారికి పనిచేస్తే నిజమైన కార్యకర్త మనోభావాలు దెబ్బతింటాయి. ఎన్డీయే కార్యక ర్తలకు పనులు చేయండి. మూడు పార్టీలు కలిసుండాలి. టీడీపీ, జనసేన, బీజేపీ శాశ్వతంగా కలిసుండి రాష్ట్రాన్ని నెంబర్ 1 గా తయారు చేస్తుంది. ఎమ్మెల్యే, ఎంపీ నాయకత్వంపై అభిప్రాయం ఏంటో నివేదిక తెప్పించుకుం టాను. వన్ టైం ఎమ్మెల్యేగా ఉండాలనుకుంటే ఒకసారి చెప్తా...మారకపోతే నిర్ణయాలు తీసుకుంటాను.

# సంగీత స్వరాలంటే బడ్డి కొట్టులో సరుకు లనుకొంటివా..

పవిత్రమైన సంగీత స్వరాలు బడ్డి కొట్టులో అంగడి సరుకుగా భావించి తాను మాత్రమే పాడితే ఆ పాట పంచామృతం అని తనకు తానే ఊహించుకని ఊరందరి మీద ఉత్తుత్తి పుకార్లు పుట్టించి ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరినట్లు అన్న చందంగా తయారు ఎందరి జీవితాలలో చీకటి నింపడానికి సిద్దమైన నికృష్టపు మనిషి లీలలు చూస్తే ఆ అందమైన ప్రపంచం అచ్చర్యపడుతోంది. ఇదెక్కడా అని అనుకుంటున్నారా.. అయితే ఆ ఊరిలోని కలియుగా సూర్ప నక్క కథ తెలుసుకోవా ల్సిందే... ఆనగనగా ఒక ఉరిలో ఒక రకమైన పాడుబడిన కోట ఉంది.ఆ కోట లో అన్ని రకాల కుట్రలకు కంకనం కట్టుకుని ఉంటారు.ఎవరికి ఎవరిని కలపాలి ..ఎవరి నుంచి ఎవరిని విడదీయాలని నిత్యం అష్ట కష్టాలు పడుతూ ఉంటారు. అయితే ఈ కోటకు ఓ బడ్డి కొట్టు నిర్వాహకులు తన గాణామృతం వినిపించేందుకు అడుగుపెట్టారు.ఆ కోటలో ఎవరి స్వరాన్ని సరి చేయాలన్న సరిచేయగల సమర్థుడు ఉన్నాడు. అక్కడికి మొదట కాలుపెడితే ఆ గురువు బాలాజీ స్వామి ఆశీస్సులతో అతి కొద్ది కాలం లోనే ఆ నాలుగు గోడల మధ్య అనేక స్వరాలు పలికించడం తో బద్దికొట్టు పులకించి పోయి ఇక ఈ ప్రపంచంలో తన గాణమే అమృతమని తన స్వరమే సంగీత స్వరాలు ఓల లాడిస్తాయని మైమరిచిపోయి రెచ్చి పోయింది.ఈలోపు ఒక నారకాసురుడు ఆకోట లోకి అడుగు పెట్టి ఈ బడ్డి కొట్టును తనదే అన్నట్టుగా అక్రమించుకొన్నాడు.

ఇంకేముంది మురిసి పోయిన బడ్డి కొట్టు బుల్లెమ్మ సినిమాల్లో కూడా పాడే స్థాయికి రావడం జరిగింది.ఏ సినిమాలు రిలీజ్ కానీ ఎప్పటికి రిలీజ్ అవ్వని సినిమాలు.అంటే ఆ సినిమా నిర్మాత, డైరెక్టర్, సంగీతం కథ,హీరో కూడా ఒక్కడే. అత్తారింటికి దారేది సినిమాలో సరదాగా బ్రహ్మానందం సినిమా లాగా. ఇలా జరుగుతున్న బడ్డి కొట్టు లోకి ఇంకోకరు రంగ ప్రవేశం చేశారు. ఇక్కడ ఆ నరకాసురుడు వాడిలో ఉన్న లోపాలు,రూపం బైట పడకుండా అందమైన జీవితాలను అల్లకల్లోలంగా చేయడం పనిగా పెట్టుకుంటే వాడికి అన్ని విధాలుగా... అన్ని విధాలుగా ఆనుకూలంగా ఉండే విధంగా ప్రియుడన్న మాట బైటికి రాకుండా చెల్లి అన్న ముసుగు వేసుకుని చెలిలాగా ఉంటూ చల్లని రాత్రికి పతితోనే ప్రియుడికి కావాల్సిన పెద్ద ఫుల్ తెప్పించి పూటుగా తాపించి థైతక్కలాడేవారు.


ఈక్రమంలో ఆ నరకాసురుడు పగలు ఒక వేషం...రాత్రికి ఇంకొక వేషం వేస్తూ పుస్తులు కూడా తాకట్టు పెట్టె స్థాయికి వచ్చి చివరికి పై లోకము చేరుకున్నాడు. ఇక అసలైన కథ కోటలో మొదలు పెట్టింది బడ్డి కొట్టు బుల్లెమ్మ.రూపాయి కోసం ఎత్తని రూపాలు లేవు.కూల్చని కొంపలు లేవు. బుద్దేమో పనికిమాలిన బుద్ది, బైటికి మాత్రం అమ్మో అలనాటి మహా నటిమణులని కూడా మైమరిపించేలా సిరివెన్నెల సినిమాలో సుహాషిని మూగ బాష లాగా మౌనంగా ఉన్నట్టు ఉంటూ లోగోట్టు పెరుమాళ్ళకేరుక అన్నట్లు నిద్రలేచింది మొదలు సిగ్గు ఎగ్గు లేకుండా అందరి గుట్టు ఉన్నది లేనిది కనుక్కుంటూ ఏయ్ వేరు శనగలు,పల్లీలు అన్నట్టు అయ్యో మీకు తెలుసా అంటూ వామ్మో నేను మైలేజ్ మాత్రమే ఆలోచిస్తానని పరిచయం అయితే చాలు అర్థ రాత్రి వరకు ఊసలాడుతూ ఊరందరి విషయాలు,వారి చిత్రాలు పంపి ఉదర పోషణ చేసుకుని జీవిస్తూ ఉన్న నేపథ్యంలో ఉన్నట్టు ఉండి ఉహించని ప్రమాదం ఒకటి వచ్చి పడింది. ఏమిటా ప్రమాదం అంటే ఏ చెలికాడితో అయితే నిచ్చెలి గా ఉండి చచ్చిన తరువాత అన్నను పట్టుకుని అప్పనంగా దోచుకుని తినాలని చూసి ఆ కారు ఓనర్ ని ఇంటికి పిలిచి ప్రసాదం పెట్టి పబ్బం గడుపుకుంటు ఉంటూ ఒక పవిత్ర మైన ప్రేమ జంట కొంపలో నిప్పులు పోయటానికి ప్రోత్సహిస్తే పాపం ఆ పిచ్చి తల్లి ఈ పోరంబోకు మాటలు విని పరివూపొగోట్టుకుని ఆఖరికి పెద్ద సమస్య లో చిక్కుకుని అటు పరువు ఇటు పనికిమాలిన నిందను భరిస్తూ ముందుకు సాగుతూ ఉంటే మరి ఫోన్ చేసి పనికి మాలిన కూతలు కూస్తూ ఇంకా అయ్యో వాడిని దానితో కొట్టాలి...దీనితో కొట్టాలి అంటూ సిగ్గు ఎగ్గు లేకుండా బ్రతుకు సాగిస్తుంటే కోటలోని కొందరు ఈ బడ్డి కొట్టు బుల్లెమ్మ బాగోతాలు తెలిసిన వారు కూడా ఇంకొంత ఉసిగొలుపుతూ పబ్బం గడుపుకుని జీవనం సాగిస్తున్నారు.అయితే చివరికి గోసి పంచె ,గబ్బు మాటలు అన్ని బైటికీ ఒక్కొక్కటిగా రావడం అన్నయ్య కూడా ఈ చెల్లెమ్మను దూరం చేయడంతో ఇంక ఎవరికి కొంపలు కూల్చాలో కుటిల బుద్ధితో ఆలోచన చేస్తూ కాలాన్ని వెళ్లబుచ్చుతున్న ఈ కలియుగ సూర్పనక్కకి కాలమే సమాధానం చెప్పక పోదా అని కోట కుట్రకు బలైన కొందరు వేచి చూస్తున్నారు.

కోటకథ లోని మరో భాగం...ఇంకా ఉంది

# పోసానికి ఈ నెల 20 వరకు రిమాండ్ విధించిన విజయవాడ కోర్టు

### పోసానిపై జనసేన నేత శంకర్ ఫిర్యాదు
### విజయవాడ భవానీపురం పీఎస్ లో కేసు నమోదు
### నేడు కోర్టులో హాజరుపరిచిన పోలీసులు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



నటుడు పోసాని కృష్ణమురళికి విజయవాడ కోర్టు ఈ నెల 20 వరకు రిమాండ్ విధించింది. పీటీ వారెంట్ పై పోసానిని కర్నూలు జిల్లా జైలు నుంచి విజయవాడ తీసుకువచ్చిన భవానీపురం పోలీసులు నేడు ఛీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. వాదనలు విన్న అనంతరం న్యాయమూర్తి పోసానికి రిమాండ్ విధించారు. జనసేన నేత శంకర్ ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీస్ స్టేషన్ లో పోసానిపై కేసు నమోదైంది. ఇవాళ కోర్టులో హాజరుపరిచిన సందర్భంగా, పోసాని న్యాయమూర్తి ఎదుట తన గోడు వెళ్లబోసుకున్నారు. తనపై అక్రమంగా కేసులు పెట్టారని తెలిపారు. ఇంచుమించు ఒకే అంశంపై కేసులు పెట్టి అన్ని ప్రాంతాలు తిప్పుతున్నారని పేర్కొన్నారు. తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని న్యాయమూర్తికి వివరించారు. కాగా, రిమాండ్ విధించిన నేపథ్యంలో, పోసానిని మళ్లీ కర్నూలు జిల్లా జైలుకు తరలించనున్నారు.

అక్టోబర్,




ప్రజాభూమి

ఎన్టీఆర్ ,కృష్ణా జిల్లా


## అనేక రాష్ట్రాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




ప్రస్తుతం మహిళలు అనేక రాష్ట్రాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని రాణీ తిరుమల దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ టి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక రాణి తిరుమల దేవి డిగ్రీ కళాశాల లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందున్నారని, ముఖ్యంగా దేశ అధ్యక్షురాలు మొదలుకొని ముఖ్య మంత్రులుగా మహిళలు అనేక రాష్ట్రాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, కావున ప్రతి ఒక్క విద్యార్థిని ఉత్తమ ప్రతిభ కనపరచి ఉన్నత స్థానాలకు వెళ్లే దానికి ప్రయత్నం చేయాలని తెలియజేస్తూ మహిళా సాధికారిక సాధించే దిశగా ప్రతి ఒక్కరు స్వయం కృషితో ఆత్మ విశ్వాసంతో ముందుకు వెళ్ళినట్లయితే అన్ని రంగాల్లో మహిళలు ముందు ఉంటారని అలాగే ఏ సమస్య వచ్చినా తట్టుకొని ఎదిరించి ముందుకు పోగల సామర్థ్యాన్ని పొందగలరని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఆంగ్ల ఉపన్యాసకులు అమృత లక్ష్మి ఉమా మహేశ్వరిలు, జంతు శాస్త్ర ఉపన్యాసకులు వరలక్ష్మి, కంప్యూటర్ అధ్యాపకులు రెహనా జంతు శాస్త్ర బోధకులు దివ్య, ఫిజిక్స్ అధ్యాపకులు సురేఖ వారి యొక్క అమూల్యమైన సందేశాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్ వెంకటేశ్వర్ రెడ్డి మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు అనే అంశాలను తెలియజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నాగరాజు, సాయి, వినోద్, ఇస్మాయిల్, విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, కళాశాల డైరెక్టర్ సుబ్బరాయుడు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజు పాల్గొన్నారు.

## వేముల లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

ప్రజాభూమి, వేముల



మండలం లోని స్థానిక లో ఉన్నటువంటి స్త్రీ శక్తి భవనం నందు శనివారం ఉదయం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం ను ఎపియం ఆంజనేయులు ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిలుగా , జడ్పీటీసీ, కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి హాజరయ్యారు.ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ డ్వాక్రా మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు వృత్తి పరమైన అభివృద్ధి చెందాలని,

ప్రతి ఒక్క మహిళా ఆర్థికం గా బలోపేతం కావాలని,మహిళలు పురోగతి సాధించాలంటే ఒంటరిగా ప్రయత్నం కాకుండా సమిష్టి కృషి చేయాలి అని, ఇది ఆర్థిక వృత్తి పరమైన అభివృద్ధి కి ,స్త్రీ సామర్థ్యానికి గుర్తించడానికి ఉపయోగ పడుతుంది అని అన్నారు.అనంతరం వారు డ్వాక్రా మహిళలకు వివిధ రకాల ఆటల పోటీలను ఏర్పాటు చేసి త్రో బాల్ ఆటను ప్రారంభించారు.ఈ ఆటల పోటీలను జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి తన సొంత నిధులతో ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులను అందజేశారు.అంతక ముందు ,జడ్పీటీసీ కొకటం వెంకట బయపు రెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి డ్వాక్రా మహిళలు సిబ్బంది ఘనంగా సన్మానించారు.వారికి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమం లో సిబ్బంది జైపాల్,పవన్,డ్వాక్రా సభ్యులు ఉన్నారు

## ఔషధ పరిశోధన రంగంలో విస్తృత అవకాశాలు

ప్రజా భూమి, రామచంద్రపురం



ఔషధ పరిశోధనా రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయని ట్రినిడాడ్ %డ% టొబాగో ఫార్మసీ కళాశాల ప్రొఫెసర్ రాజీవ్ దాహియా అన్నారు. శనివారం రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫారసీ కళాశాలలో " ఔషధ రూపకల్పన, ఆవిష్కరణ, అభివృద్ధి మరియు ఔషధ శాస్త్రాలలో ప్రపంచ ధోరణలు" అనే అంశంపై రెండు రోజుల పాట జరిగిన ఇండో- కరేబియన్ అంతర్జాతీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వక్తగా హాజరైన ప్రొఫెసర్ గౌరవ గుప్త మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విజయ ఫార్వసీ కళాశాల ప్రిన్సిపాల్ పదులత మాట్లాడుతూ. కృత్రిమ మేధ ఫార్మసీ రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం చుటిందన్నారు. ఈ సందర్భంగా సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏం నిరంజన్ బాబు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించడం లో ఫార్మాసిస్టుల పాత్ర తోడ్పడుతుందన్నారు. కార్యక్రమం అనంతరం మహిళా దినోత్సవం దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినిలకు వివిధ రకాల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలన డైరెక్టర్, ప్రొఫెసర్ లక్ష్మయ్య, వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, బోధన సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయం లలో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ కార్యాలయంలో ఆయా సంబంధిత అధికారులు ఘనంగా మహిళా దినోత్సవం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ నరసింహులు, పోలీస్ స్టేషన్లో సీఐ దస్తగిరి ఆధ్వర్యంలో ఘనంగా ఈ సందర్భంగా మహిళా హక్కుల గురించి అలాగే చట్టాల గురించి వారికి వివరించారు. అనంతరం మేజర్ పంచాయతీలో మొదటి పౌరురాలు, సర్పంచ్ బోనం సరళాను శాలవా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ ఇబ్రహీం పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు,

## జ్యోతి క్షేత్రం పై రాజకీయం తగదు టిడిపి నాయకులు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



జ్యోతి క్షేత్రం పై కపట ప్రేమను కురిపిస్తూ కూటమి ప్రభుత్వంపై బురద చల్లుతూ నీచమైన రాజకీయాలు చేస్తూ కూటమి ప్రభుత్వంపై ఆరోపణ చేయడం మీకు తగునా ఎమ్మెల్సీ గోవిందరెడ్డి అని తెలుగుదేశం నాయకులు రాజారెడ్డి, దుగ్గిరెడ్డి, బంగారు గురివిరెడ్డి పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గడిచిన 20 సంవత్సరాల నుండి నేటి వరకు వైసిపి ప్రజాప్రతినిధిగా ఉన్నారని మీకు శాసనసభ్యులుగా మాట్లాడే అవకాశం ఉన్నా కూడా ఏరోజైనా ఎక్కడైనా మీరు శ్రీ అవధూత కాశి నాయన గురించి కానీ జ్యోతి క్షేత్రం గురించి గానీ జ్యోతి క్షేత్రం అభివృద్ధి లో గానీ మీ పాత్ర ఏమి ఉన్నదో మీరు ఆత్మపరిశీలన చేసుకోవాలి అని పేర్కొన్నారు. మీ సొంత గ్రామమైనటువంటి వరికుట్లలో కాశిరెడ్డి నాయన ముఖద్వారం ఏర్పాట్లు ఉంటే మీరు ఏమైనా గ్రామ ప్రజలకు కట్టకుండా ఒప్పించి నిర్మాణానికి చర్యలు చేపట్టినారా కూటమి ప్రభుత్వంపై మీరు చేస్తున్న వంటి ఆరోపణలు సరికాదన్నారు. వాస్తవాలు ప్రజలు అందరూ గమనిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, పి. రవీంద్రారెడ్డి, రోహిత్ రెడ్డి, కోడిగుడ్లపాడు సర్పంచ్, శ్రీనివాస్ రెడ్డి ఎన్టీఆర్ సుధాకర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుక

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:




ఆధ్యాత్మిక విశ్వగురువులు, ది సైంటిఫిక్ సైన్స్ పూర్ణ గురువులు శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారి దివ్య ఆశీస్సులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్త్రీ సవ్యసాచి అంశంపై చర్చా వేదిక కార్యక్రమం నిర్వహించారు.స్త్రీ సక్తి సోషల్ స్ఫూర్తి స్త్రీ విభాగము స్ఫూర్తి కుటుంబం ట్రస్ట్ ప్రమీల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు శ్రీ శ్రీ శ్రీ విశ్వగురువులు నా దృష్టిలో స్త్రీ సవ్యసాచి, సమర్ధురాలు, ప్రకృతికి ప్రతిరూపం అని తెలియజేశారు.శ్రీ సవ్యసాచి అన్న అంశంపై చర్చ కార్యక్రమం నిర్వహించగా,కార్యక్రమానికి అధ్యక్షురాలుగా భాగవతుల హేమలత నూజివీడు హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి కుటుంబ సభ్యులు, డాక్టర్ నగ్స, కాదంబరి జ్యోతి గ్రంథాలయాధికారి కే రమాదేవి పాల్గొన్నారు.

## వైయస్ అభిషేక్ రెడ్డి మృతి మాకు తీరని లోటు - ఆ బాధ నుండి ఇంకా కోలుకోలేక పోతున్నాం

**దుష్ప్రచారంలో ఆరితేరిన ఎల్లో మీడియావంత పాడుతున్న ప్రభుత్వ పెద్దలు**

**జ్యుడీషియల్ విచారణ చేపట్టండివైఎస్ మదనమోహనరెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



ఒక అపద్దాన్ని పదేపదే చెబుతూ అదే నిజమని ప్రజలు నమ్మించాలని ఎల్లోమీడియా శక్తి వంచన లేకుండా పని చేస్తోంది. వైయస్ అభిషేక్ రెడ్డి మృతి మాకు తీరని లోటు అని, ఆ బాధ నుండి ఇంకా కోలుకోలేకున్నామని తొండూరు మండల వైకాపా ఇన్చార్జి వైయస్ మదన్మోహన్ రెడ్డి అన్నారు. శని వారం ఆయన నివాసంలో విలేకరులసమావేశంలో మాట్లాడుతూ దురదృష్టం మమ్మల్ని వెంటాడుతోం ది. దాన్ని సొమ్ము చేసుకునేందుకు నీతి లేని రాతలతో ఎల్లో మీడియా దుష్ప్రచారాలు చేస్తోంది అన్నారు. అందుకు ప్రభుత్వ పెద్దలు వత్తాసు పలుకుతున్నారన్నారు.అనారోగ్యంతో నా కుమారు డు వైఎస్ అభిషేక్ రెడ్డిచనిపోయారు అన్నారు. శక్తివంచన లేకుండా వైద్యులు ప్రాణాలు కాపాడేం దుకు ప్రయత్నించారు అన్నారు. కోమా నుంచి తేరుకుంటారని ఆశించాం, దేవుడు చిన్నచూపు చూడడంతో మృతి చెందారు అన్నారు. చిన్న వయస్సులో ఎంతో భవిష్యత్ ఉన్న వైఎస్ అభిషేక్ రెడ్డి చనిపోయారని మా ప్రాంతంలో ప్రతి ఒక్కరు తీవ్రంగా మదనపడ్డారు అన్నారు.మా కుటుంబానికి వైఎస్ అభిషేక్ రెడ్డి చనిపోవడం తీరనిలోటు, బిడ్డల్ని చూస్తే కడపు తరుక్కుపోతుంది అన్నారు. ఇలాంటి పరిస్థితులల్లో మేముంటే చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షులు ఒక్కొక్కరు గా అర్ధాంతరంగా చనిపోతున్నారని, అందులో కుట్ర దాగిందని ఎల్లో మీడియాలో ఇష్టానుసారంగా రాస్తున్నారన్నారు. ఎల్లో మీడియాకు తగ్గట్లుగా అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లుగా ప్రభుత్వ పెద్దల మాటలు ఉంటున్నాయి అన్నారు.మా మామ డాక్టర్ ఈసీ గంగిరెడ్డి కరోనా వైరస్ తో చనిపోయారు అన్నారు. మా కుమారుడు వైఎస్ అభిషేక్ రెడ్డి అనారోగ్యంతో సుదీర్ఘకాలం వైద్య చికిత్సలు పొందుతూ చనిపోయారు అన్నారు. మొన్న వాచ్మెన్ రంగన్న చనిపోయారు. రంగన్న ఆయాసం ఉందని కుటుంబ సభ్యులు చెబుతున్నా రు అన్నారు. ఇది అందరికీ తెలిసిన విషయమే అన్నారు. సహజ మరణాలను అసహజ మరణా లుగా చిత్రికరించేందుకు ఒక పథకం ప్రకారం ఎల్లోమీడియా పనిచేస్తోంది అన్నారు. బయటి ప్రపంచానికి పులివెందులలో దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారని తెలియజెప్పేందుకు విశ్వయత్నం చేస్తోంది అన్నారు. వారి దుష్ప్రచారానికి అనుగు ణంగా రాష్ట్ర ప్రభుత్వ పెద్దల చర్యలున్నాయి అన్నారు. ఎల్లోమీడియా ఇటు ప్రభుత్వం ప్రవర్తన అసహ్యమేస్తోంది ఆయన బాధ వ్యక్తం చేశారు.

### జుడిషియల్ విచారణ చేపట్టండి

రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జ్యుడిషియల్ దర్యాప్తుకు ఆదేశించాలి ఆయన అన్నారు. చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సాక్షులుగా ఉన్నవారు మృతి చెందిన వ్యవహారంపై సిట్ దర్యాప్తు అంటేనే ఎదో కుట్రదాగి ఉందని అనుమానం వస్తోంది అన్నారు. సిట్ కాదు జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయిస్తే ఎవ్వరికి ఎలాంటి అభ్యంతరం లేదు అన్నారు. కూటమి ప్రభుత్వం పెడుతోన్న అడ్డగోలు కేసులు చేపట్టుతోన్న ఏకపక్ష విచారణ కళ్లారా అందరం చూస్తున్నారన్నారు. కాబట్టి జ్యుడిషియ విదారణ కోరుతున్నాం అన్నారు. చిత్తశుద్ధి నిరూపించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## దివ్యాంగులకు చాగలేటి భాస్కర్ గృహోపకరణాల వితరణ

**-అవయవాలులేని దివ్యాంగుల పెన్షన్ తొలగించడం అన్యాయం**

**-వేముల మండల వైఎస్సార్సీపీ నాయకులు సాంబశివారెడ్డి**

ప్రజాభూమి ,వేముల



రీవెరిఫికేషన్ పేరుతో అర్హులైన దివ్యాంగులకు అన్యాయం చేయరాదని, బోగస్ వికలాంగులను, అనర్హులను తొలగిస్తే దాన్ని స్వాగతిస్తామని, కానీ నిజమైన వికలాంగులకు ఎటువంటి అన్యాయం జరగరాదని, పెన్షన్లు కోల్పోయిన అర్హుల కొరకు తమ న్యాయపోరాటం కొనసాగిస్తామని వేముల మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నాగెళ్ల సాంబశివారెడ్డి పేర్కొన్నారువైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం పులివెందుల నియోజకవర్గం కన్వీనర్ గా నియమితులైన చాగలేటి భాస్కర్ అభినందనసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన నాగేళ్ల సాంబశివారెడ్డి, వ్యవసాయమార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్పతో కలిసి అంతర్జాతీయ మహిళాదినోత్సవ కేక్ కట్ చేసి దివ్యా%శీ%గులైన మహిళలకు అందించారు. అనంతరం చాగలేటి భాస్కర్ తనతోటిదివ్యాంగులకు ఈసందర్భంగా హాట్ బాక్సులు, కూల్ వాటర్ క్యాన్లు తదితర గృహోపకరణాలను వితరణగా నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. తదనంతరం భాస్కర్ తదితరులు నాగేళ్ల సాంబశివరెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందించారు. తరువాత స్థానిక వికలాంగులసంఘం ఆధ్వర్యంలో దివ్యాంగులు చాగలేటి భాస్కర్ కు ఘనసత్కారం చేశారు. ఈసందర్భంగా చాగలేటి భాస్కర్ మాట్లాడుతూ, అధికారంఉన్నా, లేకపోయినా, పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అవయవాలులేని దివ్యాంగుల న్యాయమైన సమస్యల పరిష్కారంకోసం తన వంతు రాజీలేని పోరాటం కొనసాగిస్తానని, తన అభ్యున్నతికి సహకరించిన తనగురువు సాంబశివారెడ్డి, వై ఎస్ ఆర్ సి పి అగ్రనాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి తదితరులకు జన్మజన్మల రుణపడి ఉంటానని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోటూరు చిన్నప్ప, చాగలేరు ఎంపీటీసీ వెంకటస్వామి, వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి వెంకటసుబ్బయ్య సునీల్, వైయస్సార్సీపి ఎస్సీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోళ్లభాస్కర్, ఎమ్మార్పీఎస్ నాయకులు కృష్ణమూర్తి, సూర్యనారాయణ, తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు అగ్రహారం రవి, షుకూర్, యోహాన్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక శ్రీ శక్తి భవన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**-ముఖ్య అతిథిగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారధి రెడ్డి**

ప్రజాభూమి ,వేముల



అంతర్జాతీయ మహిళా దినోత్సవంకార్యక్రమాన్ని మండల మహిళా సమాఖ్య కార్యదర్శి రజిత అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులుపేర్ల పార్థసారధి రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు డ్వాక్రా మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేయడానికి అనేక రాయితీలతో సహకరిస్తున్నారని ప్రతి మహిళా ఒక పరిశ్రమకు వేత్త కావాలని పిలుపునిచ్చారు సమాజ గమనంలో మహిళ యొక్క ప్రాముఖ్యత తల్లిగా చెల్లిగా భార్యగా కుటుంబ పోషణను పెంపొందించే మహిళగా అత్యంత ప్రాముఖ్యతను కలిగి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ ఓపెన్ నెట్వర్క్ డిజిటల్ కామర్స్ విధానంలో డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులను ఆన్లైన్లో అమ్మడం గిన్నెస్ బుక్ రికార్డు అని ఒక శుభ పరిణామం అని ప్రతి మహిళ అదనపు ఆదాయం కోసం జీవనోపాదన పెంపొందించుకోవాలని ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మెగా చెక్ 1కోటి 30 లక్షలు రూపాయలు మహిళలకు అందజేశారు.మహిళలకు ఆటల పోటీలు పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రధానము చేసి ఆడపడచులకు పసుపు కుంకుమ పండ్లు గాజులు జాకెట్ వస్తువులు గౌరవ సూచకం గా అందజేశారు ఈ కార్యక్రమంలో సరోజమ్మ సావిత్రమ్మ కమ్యూనిటీ కోఆర్డినేటర్లు హరికృష్ణ జయపాల్ నాగేశ్వరి మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు గ్రామ సమాఖ్య అధ్యక్షులు కార్యదర్శులు డ్వాక్రా మహిళలు ఇతరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

**నూర్ భాషా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఓతూరు రసూల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు**

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం ఎర్రిపల్లె గ్రామంలో జామి యా మసీద్ లో వైసిపి రాష్ట్ర నూర్ భాషా సంఘ అధ్యక్షుడు ఓతురు రసూల్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయ మతసామరస్యానికి ప్రతీక అని, అంతేకాకుండా సర్వమత సారం ఒక్కటేనని మనుషులంతా సోదరా భావంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లా ,మురారి చింతల ప్రెసిడెంట్ బాబా ,ఎంపిటిసి ముస్తఫా , బాదుల్లా ముక్తావళి ,ఖాదర్, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## మహిళా ఆర్థిక స్వాతంత్ర్యంకై పోరాడుదాం...

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

మహిళా ఆర్థిక స్వాతంత్ర్యంకై పోరాడుదామని ఆర్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్ల లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల దగ్గర రాయలసీమ మహిళా శక్తి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్ల లక్ష్మీదేవి మాట్లాడుతూ ఈ మహిళా దినోత్సవం రోజు చాలా చోట్ల మహిళలకు ముగ్గుల పోటీలు, ఫ్యాషన్ పోటీలు, వంటల పోటీలు పెడుతూ మహిళలు కేవలం వీటికి మాత్రమే అని చెప్పకనే చెప్తున్నారని, కుటుంబంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా ఆ భారం మహిళ పైనే పడుతుందని, కావున మనం సొంతంగా ఆలోచించే శక్తిని పెంచుకోవాలని సూచించారు.రాయలసీమ మహిళా శక్తి వీటి పైనే గత 15 సంవత్సరాలుగా ప్రజలను చైతన్యవంతం చేస్తూ, నిరంతరం మహిళా ప్రజా సమస్యలను భుజాలకెత్తుకొని పోరాటం చేస్తూనే ఉందని స్పష్టం చేశారు. కౌన్సిలర్ శివజ్యోతి మాట్లాడుతూ చట్ట సభలలో మహిళా రిజర్వేషన్లు పెంచాలి అన్నారు. జనవిజ్ఞాన వేదిక సునీత మాట్లాడుతూ సంవత్సరంలో మన కోసం, మన సమస్యల కోసం మాట్లాడడానికి ఒక్క గంటైనా మాట్లాడుకోవడానికి సమయం మనమే కేటాయించుకోవాలన్నారు. రచయిత మహమూద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వాతంత్ర్యం పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సృజన శ్రీను, ప్రసన్న, రెజ్వన, ఆదిత్య, జగదీష్, ఉమ మరియు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు ,పెన్నులు పంపిణీ చేసిన టిడిపి మండల కమిటీ

ప్రజాభూమి, వేలేరుపాడు




జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 61 మంది కి ప్యాడ్లు పెన్నులు శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు అమరవరపు అశోక్ మాట్లాడుతూ, రానున్న రోజుల్లో మీ అందరికీ చివరి పరీక్షలు రానున్నాయి విద్యార్థిని ,విద్యార్థులు అందరు ఈ పది రోజులు బాగా చదివి పరీక్షలు మంచిగా రాసి మన మండలానికి ముఖ్యంగా ఈ పాఠశాలకి మంచి పేరు తీసుకురావాలని మీ అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ భేతి శీను,మాజీ జెడ్పిటిసి శాఖమూరి సంజీవులు, కార్యదర్శి కట్టం రాంబాబు,కొమ్మన వెంకటేశ్వరరావు, కరుటూరి కృష్ణ, కోటిపల్లి ముత్యాలరావు, చందా కనకారావు, పెంటారావు, సత్తిబాబు,పోసి,సలీం, కురిమెళ్ళ కృష్ణ, హెచ్ఎం పీ.రామకృష్ణ పాల్గొన్నారు

## మహిళల ఆర్థిక అభివృద్ధి అభ్యున్నతి ప్రభుత్వాల బాధ్యత

ప్రజాభూమి,బుట్టాయగూడెం:




మహిళల ఆర్థిక అభివృద్ధి అభ్యున్నతి ప్రభుత్వాల భాగ్యతే అని సీపీఐ డివిజన్ కార్యదర్శి కారం దారయ్య అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని కొత్తపేట నూతన కాలనీలో శనివారం ఎన్ఎఫ్ఐడబ్ల్యు జెండాను ఎగరవేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థికాభివృద్ధికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను అరికట్టేందుకు ప్రత్యేక మహిళా చట్టాలను రూపొందించి వాటిని పటిష్టంగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు. మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టి, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు మండల అధ్యక్షురాలు తెల్లం వీరమ్మ, పందు సీత, సరియం దుర్గమ్మ, కె ముత్తమ్మ, మడకం గౌరమ్మ, కారం వెంకటలక్ష్మి, పెడకం గంగాదేవి పాల్గొన్నారు.

## కె.కోట డిగ్రీ కళాశాలలోఘనంగా అంతర్జాతీయ "మహిళా దినోత్సవం"

ప్రజా భూమి, కామవరపుకోట



స్థానిక కామవరపుకోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ బాబు సూచనల మేరకు కళాశాల విద్య అకడమిక్ క్యాలెండర్ ప్రకారం నేడు మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యత గురించి వివరించడంతోపాటు మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలని సూచించారు. అనంతరం మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ ఎం మల్లేశ్వరరావు, ఐ.క్యూ.ఎ.సి కో-ఆర్డినేటర్ డాక్టర్ జి శ్రీనివాసరావు, అధ్యాపకులు ఎం ఉషారాణి, కె ఇందిరా కుమారి, ధారావతు మల్లేష్, పి ఏడుకొండలు, ఎం విజయ కృష్ణ, దీపిక, ఉమ మరియు ఆఫీస్ సిబ్బంది అన్నపూర్ణమ్మ, రత్న సిరిలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగామహిళా దినోత్సవం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



అంతర్జాతీయ మహిళా దినోత్సవం లో మహిళలకు ఘన స్వాగతం పలుకుతూ సిరి జ్యోతి కేకులు కటింగ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు వంక కాంచనమాల, ఐకెపి ఎపిఎం నంబూరి ఝాన్సీ, పి గంగారత్నం, కే భూలక్ష్మి, కె విజయలక్ష్మి, ఎం ఈశ్వరమ్మ, ఎం దుర్గామణి, పలురు మహిళా మణులు పాల్గొన్నారు. కేకులు అందించుకున్న అనంతరం పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

## స్కౌట్స్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం

ప్రజా భూమి, కామవరపుకోట



స్కౌట్స్ స్టూడెంట్స్ ఒ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్కౌట్స్ ట్రైనింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం రావికంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ది భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు ఏలూరు జిల్లా స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరావు వారి ఆధ్వర్యంలో గ్రామంలోని సర్పంచ్ భార్య శ్రీమతి విజయలక్ష్మి,ఎంపీటీసీ భార్య మంగాయమ్మ, ప్రసాద్ రెడ్డి భార్య హేమలత,ప్రధానోపాధ్యాయులు వారి భార్య వరలక్ష్మి, ఏసుబాబు భార్య బీజాన్ బి,వారిని ఘనంగా సత్కరించడం జరిగింది. స్కౌట్స్ ట్రైనింగ్ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ మహిళా కుటుంబానికి,సమాజానికి, దేశానికి ఒక శక్తి వలె పనిచేస్తుంది. విరామం లేకుండా మంచి పౌరులను తయారు చేసే ఒక అమూల్యమైన మణిపూస స్త్రీ, ఆమెను ఎంత కొనియాడినా అందరూ స్త్రీకి రుణస్తులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ ద్వారా ఉచిత కోచింగ్ కు బీసీలు దరఖాస్తు చేసుకోండి.

ప్రజా భూమి, లేపాక్షి

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా టెట్ లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఆన్లైన్లో ఉచిత డీఎస్సీ కోచింగ్ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాకు చెందిన బిసి , ఈబిసి అభ్యర్థులు మాత్రమే ఆన్లైన్ డీఎస్సీ శిక్షణకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులకు టెట్లో వచ్చిన మార్కుల ఆధారంగానే డీఎస్సీ ఆన్లైన్ కోచింగ్ కు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పదవ తేదీ నుండి దరఖాస్తులు చేసుకోవాలని అభ్యర్థులకు ఆమె సూచించారు. అభ్యర్థులు దరఖాస్తు తో పాటు టెట్ మార్కుల ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ ఆదాయ ధ్రువీకరణ పత్రాలు,ఆధార్ కార్డు తో పాటు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను కార్యాలయంలో అందజేయాలన్నారు.

## మార్పుతోనే మహిళా సాధికారత...బడేటి మీనా మహాలక్ష్మి...



ప్రజాభూమి ప్రతినిధి,ఏలూరు:

మార్పుతోనే మహిళా సాధికారిత సాధ్యమని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సతీమణి బడేటి మీనామహాలక్ష్మి పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక మూడవ డివిజన్ లో టిడిపి మహిళా విభాగం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బడేటి మీనా మహాలక్ష్మి మహిళలతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ మహిళాభివృద్ధికి విద్య ఎంతో ముఖ్యమని, కుటుంబంలో ఒక మహిళా విద్యావంతురాలైతే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.విద్యతోనే ప్రగతి సాధ్యమని, ప్రతీ ఇంట్లో బాలికల విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతీ మహిళా విద్యావంతురాలైతే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళలు పురుషులకు ఏ విషయంలో కూడా తీసిపోరని,అన్ని రంగాలలో పురుషులకంటే మహిళలు బాధ్యతతో, అంకితభావంతో పనిచేస్తారన్నారు. నగర పాలక సంస్థ కోఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి బాలాజీ మాట్లాడుతూ మహిళల సాధికారతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో చేయూతను ఇస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ప్రతీ మహిళా ప్రగతిపథంలో నడవాలన్నారు. మన దేశానికీ చెందిన మహిళలు జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో తమసత్తాను చాటి,మన దేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింపజేస్తున్నారని,వారిని స్ఫూర్తిగా తీసుకుని ప్రతీ మహిళా తనకు అభిరుచి ఉన్న రంగంలో అభివృద్ధి చెందేందుకు ప్రయత్నించాలని, అందుకు ప్రోత్సాహం వారి ఇంటినుండే ప్రారంభం కావాలన్నారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. అనంతరం మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తేదేపా ఎస్.సి. సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ, డివిజన్ అధ్యక్షులు చనపతి వెంకటరమణ, కార్యదర్శి జె. శివశంకర్,దాలి త్రిమూర్తులు, యు.రూపేష్, వీర బత్తిన రత్తయ్య వనిత, షేక్ రిజ్వానా సుల్తానా బేగం, కొసనం ప్రమీల ప్రసన్న,రాగోగుల సురేష్, సరిపల్లి పెద్దిరాజు, సరిపల్లి కిషోర్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

## తపన ఫౌండేషన్ వారి సాకారంతో ఏర్పాటుచేసిన ఆరో వాటర్ ప్లాంట్

**- ప్రారంభించిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మరియు తపన ఫౌండేషన్ చైర్మన్ గారపాటి సీతారామ ఆంజనేయ చౌదరి**

ప్రజాభూమి జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతపు ప్రజల దాహార్తిని తీర్చడం కోసం తపన ఫౌండేషన్ ముందుకు రావడం ఈ ప్రాంతపు వాసులు చేసుకున్న అదృష్టంగా భావిస్తున్నానని పోలవరం శాసనసభలు రాజన్నారు .బర్రింకలపాడు గ్రామం- శాసనసభ్యుల క్యాంపు కార్యాలయం వద్ద ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఈరోజు ఆయన చేతుల మీదుకు ప్రారంభించారు గారపాటి సీతారామాంజనేయ చౌదరి మాట్లాడుతూ పోలవరం నుండి ఎన్డీఏ కూటమీ తరఫున గెలిచిన చిర్రి బాలరాజు గెలిచిన తొలిరోజు నుండే మమ్మల్ని కన్సల్ట్ చేసి , మా గిరిజన ప్రాంతాల్లో మంచి త్రాగునీరు లేక అనేక ఇబ్బందులుపడుతున్నారు దాని కొరకు మీరు కొంత సహకారం అందించగలరని కోరిన వెంటనే మేము స్పందించి ఈ వాటర్ ప్లాంట్ మరియు ,1వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మేము గడిచిన 16 సంవత్సరాల నుండి ఈ సేవా కార్యక్రమం చేసుకుంటూ తప్పన ఫౌండేషన్ ద్వారా ముందుకు వెళ్తున్నాం. తమ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎమ్మెల్యే అనేటువంటి అహంకారం లేకుండా , వారు మా వద్దకు వచ్చి అడగడం , ప్రజలకొరకు నిలబడడం మాకు చాలా సంతోషం వేసింది. ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞత తెలపాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పశ్చిమగోదావరి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ ,బిజెపి జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్, జీలుగుమిల్లి మండల జనసేన అధ్యక్షులు పసుపులేటి రాము , టిడిపి ప్రెసిడెంట్ సుంకువల్లి సాయి ,బిజెపి మండల అధ్యక్షులు గుండ్ల రాంబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంకా కాంచనమాల, ప్రధాన కార్యదర్శి పులగం సుబ్బారెడ్డి, మేనూరి జనార్దన్ రావు, మండల ప్రధాన కార్యదర్శి బిజెపి లక్ష్మయ్య, కుటమి నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమానత్వం కోసం పోరాడుదాం

### మహిళా దినోత్సవ వేడుకల్లో సిపిఐ మండల కార్యదర్శి బాడిశ రాము

ప్రజాభూమి, వేలేరుపాడు



పురుషులతో సమానంగా స్త్రీలకు అన్నిట సమాన హక్కు కల్పించాలని పోరాడుదామని మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రకటించిన ఆ పార్టీ మండల కార్యదర్శి బాడిస రాము.భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) వేలేరుపాడు మండల పార్టీ ఆధ్వర్యంలో , ఇప్పల గుంపు, ఉదయనగర్, జీడిగింపు, రామవరం, రెడ్డిగూడెం ,బండలబోరు, మల్లారం, భూదేవిపేట, జిన్నెలగూడెం, మద్దిగట్ల ,పాత పూచిరాల, పూచిరాల కాలనీ, కన్నయిగుట్ట , చాగరపల్లి, కొత్తూరు, పాతరెడ్డిగూడెం శాఖలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాడిశ రాము మాట్లాడుతూ, సమాజంలో మహిళలు అనేక ఇబ్బందులను సమస్యలను ఎదుర్కొని నేటి సమాజంలో ఆధునిక మహిళగా అనేక విజయాలు సాధించడం వెనుక ఎన్నో పోరాటాలు జరిగాయని తెలిపారు. 76 ఏళ్ల స్వాతంత్ర దేశంలో మనువాద అకృత్యాలైన సతీసహగమనం బాల్యవివాహాలు వంటి సామాజిక దురాచారాల నుండి బయటపడి నేడు సమాజంలో స్త్రీ ఒక ప్రత్యేక గుర్తింపును సాధించుటకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. 114వ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలంతా సమాజంలో స్వేచ్ఛ , స్వాతంత్ర్యం తోపాటు సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు . మండల అధ్యక్ష కార్యదర్శులు కరటం సీతామాలక్ష్మి, మడకం సునీత మాట్లాడుతూ, మహిళలు అనేక పోరాటాలు ఉద్యమాల ద్వారా సాధించుకున్న అనేక చట్టాలను వినియోగించుకొని మహిళలు మరింత సాధికారతవైపు అడుగు వేయడానికి భవిష్యత్తులో జరిగే ఉద్యమాలలో మహిళలంతా పాల్గొవాలని పిలుపు నిచ్చారు. అనంతరం మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కారం కుమారి, పిట్టాసాయమ్మ, పిట్టా దేశమ్మ, పిట్టా జయ, మడకం దేశమ్మ, చుక్కమ్మ, సాయమ్మ, గంగాదేవి , పాండ భారతి ,సోడే సూర్య కుమారి, సోడే లత, సోడే నాగమణి, వెంకమ్మ, విజయ దుర్గ, సో%శీ%ది చిన్నమ్మి ,కారం రాజమ్మ ,మిరియాల సుబ్బలక్ష్మి ,రాములమ్మ, సోయం మంగ, మిరియాల కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభివృద్ధి, రక్షణలో ప్రభుత్వాలు విఫలం

### సిఐటియు, గిరిజన మహిళా, వ్యవసాయ కార్మిక సంఘం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మహిళల అభివృద్ధి, రక్షణ పట్ల ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని సిఐటియు, గిరిజన మహిళా, వ్యవసాయ, కార్మిక సంఘాలు విమర్శించాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా బుట్టాయిగూడెంలో సిఐటియు, గిరిజన, మహిళా, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తెల్లం వెంకటలక్ష్మి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకురాలు మొడియం నాగమణి, గిరిజన సంఘం జిల్లా నాయకురాలు చంద్రు బుల్లమ్మ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప మహిళలపై అత్యాచారాలు,ఆత్మహత్యలు, మానభంగాలు, వేధింపులు అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు.మహిళలకు ఉపాధి చూపించడంలోనూ, పని ప్రదేశాల భద్రత కల్పించడంలోనూ పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ప్రభుత్వం స్కీం వర్కర్లలతో వెట్టిచాకిరి చేయిస్తుందని, కనీస వేతనం అమలు చేయడంలోనూ నేటికీ ప్రభుత్వాలకు అన్నారు. మహిళలకు పోరాటాలే తప్ప వేరే మార్గం లేక, మహిళా హక్కుల కోసం చట్టాల కోసం నేటికీ పోరాటాలు చేస్తూనే ఉన్నారని అన్నారు. గిరిజన ప్రాంతంలోని గిరిజన మహిళలకు పని కల్పించాలని, మహిళా చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల నాయకులు శ్రీదేవి, అనూష, పోసమ్మ, గిరిజన సంఘం నాయకులు, తెల్లం రామకృష్ణ, గిరిజన జ్యోతి నాయకులు సత్యనారాయణ, పోలోజు నాగేశ్వరరావు, కొరస జలపాలు,శేఖర్, ఉడతా వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలి: సిపిఎం పార్టీ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



బుట్టాయిగూడెంలో నిర్మాణంలో ఉన్న మల్టీస్పెషల్టి హాస్పిటల్ ని త్వరగా పూర్తి చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అల్లి కాలువ వద్ద నిర్మాణంలో ఉన్న మల్టీస్పెషల్టి హాస్పిటల్ నిర్మాణాలను సందర్శించి, పరిశీలించారు. ఈ పర్యటన ఉద్దేశించి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తెల్లం రామకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం 50 కోట్ల వ్యయంతో నిర్మాణం మొదలుపెట్టిన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు నత్తనడకన సాగుతూ, నేటికీ కూడా అతిగతి లేదని అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే హాస్పటల్లో నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలోని చిన్నపాటి జ్వరాలకే గిరిజనులు పిట్టల్లా రాలిపోతున్నారని, ఉన్నత వైద్యం చేయించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేస్తే అన్ని వ్యాధులకి సంబంధించిన వైద్యులు, వైద్యం అందుబాటులో ఉంటారని అటువంటి హాస్పటల్ మీద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని, దానికి వెంటనే నిధులు కేటాయించి, త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతారని ప్రభుత్వాన్ని హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పోలోజు నాగేశ్వరరావు. పొడియం భీమరాజు. తెల్ల చంద్రు బుల్లమ్మ వెంకటలక్ష్మి. సిపిఎం పార్టీ సానుభూతి సభ్యులు సత్యనారాయణ. మడివి రాము, సోయం శ్రీనివాస్, పాల్గొన్నారు.

## 14,15, 16తేదీల్లో శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి జాతర

### గోడ పత్రికలను ఆవిష్కరించిన శాసనసభ్యులు బాలరాజు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



శ్రీ శ్రీ శ్రీ గుబ్బల మంగమ్మ తల్లి పవిత్ర గిరిజన జాతర ఈనెల 14 15 16 తారీకులలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గోడ పత్రికలను ఆవిష్కరింపజేశారు. ఆవిష్కరణంతరం శాసనసభ్యులు బాలరాజు మాట్లాడుతూ ఈనెల 14వ తేదీ పౌర్ణమి నుండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కొరసా గంగరాజు, సర్పంచి గుజ్జు రామారావు, కొరసా కన్నప్ప రాజు, సోడియం భీమరాజు, మడిమి బుజ్జి, వెంకటేశ్వరరావు, కొరసా రాంబాబు పాల్గొన్నారు.

# ఉత్తమ వివోఏ గా అవార్డు అందుకున్న మురారి గౌరి

ప్రజా భూమి గండేపల్లి



సామర్లకోట టిటిడిసి ప్రాంగణం నందు డిఆర్ డిఎ వెలుగు పిడి కె శ్రీనివాసరావు ఆధ్వర్యం లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాల లో భాగంగా గండేపల్లి మహిళా సమాఖ్య పరిధిలో గల గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామ సంఘం లో వివోఎ గా విధులు నిర్వహిస్తున్న మురారి గౌరి కి ఉత్తమ విఓఎ గా ఎంపికయ్యారు. గౌరికి పిడి చేతుల మీదుగా ఉత్తమ వివోఎ అవార్డు అందజేశారు. గౌరి 2001 సంవత్సరంలో వివోఎ గా విధులు నిర్వహించారు. ఈమెకు 2008, 2018 లో మండల మహిళా సమాఖ్య తరుపున ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. 2023 లో జిల్లా సమాఖ్య కాకినాడ వారి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఇలా పలువురి మన్నలను పొందుచు ఒక గ్రామ సంఘం వివోఎ గా సేవలు కొనసాగిస్తున్నారు. ఏపీఎం సన్యాసిరావు, సీసీలు గోపాలకృష్ణ, బాబురావు,బూసమ్మ, అకౌంటెంట్ రాజు, మండల వివోఏలు గౌరికి అభినందనలు తెలియజేశారు.

# ఏలేశ్వరం సంత మార్కెట్ లో అక్షయపాత్ర సిబ్బంది చేస్తున్న ఆల్పాహారం భేష్

## కమిషనర్ సత్యనారాయణ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం సంత మార్కెట్ లో ఉన్న అన్న క్యాంటీన్ న్ని నగర పంచాయతీ కమిషనర్ ఎం. సత్యనారాయణ శనివారం సందర్శించారు. ఉదయం ఆ కేంటిన్ లో అందిస్తున్న అల్పాహారాన్ని ఆయన స్వయం గా తిని చాలా రుచికరముగా ఉందనిఅన్నారు. అక్షయపాత్ర వాళ్ళు అనుకున్న దానికన్నా ఎక్కువ నాణ్యత తో ఆ ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు . అదేవిధంగా ప్రజలు అధిక సంఖ్యలో అన్నా క్యాంటీన్ కు వస్తున్నారని ఆయన గ్రహించారు. ఎప్పటికప్పుడు ఆ ప్రాంతం అంతా పరిశుభ్రంగా ఉంచవలసిందిగా అక్కడ పని చేస్తున్న కమిషనర్ సత్యనారాయణ సిబ్బందికి ఆదేశించారు.

# మద్యం, మారక ద్రవ్యం సమాజంలో లేనప్పుడే నిజమైన అంతర్జాతీయ మహిళ దినోత్సవం

ప్రజా భూమి కిర్లంపూడి



అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఎప్పుడంటే మద్యం మాదకద్ర ద్రవ్యాలు సమాజంలో లేనప్పుడే నిజమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం ముక్కోల్ గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మద్యం మాదకద్రవ్యాలు పోరాట నాయకులు వేమగిరి తలుపులియ్య మరియు మహిళలు మాట్లాడుతూ సమాజంలో మద్యం మాధక ద్రవ్యాలు సేవిస్తూ యువత యజమానులు అనేక మంది చనిపోతున్నారు కుటుంబాలు చిన్న భిన్నం అయిపోతున్నాయి అని వారు అన్నారు సమాజంలో మద్యం మాదకద్రవ్యాలు లేనప్పుడే స్త్రీలకు ఆనందం సంతోషం ప్రతిరోజు జరుపుకునే నిజమైన అంతర్జాతీయ మహిళా దినోత్సవం అని మహిళలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లోడ జానుబాబు లోడ పిలుపు లోడా దేవకుమార్ వేమగిరి ప్రేమలత లోడ సద్గుణ మట్ల బుజ్జమ్మ లోడ నవ్య జాన్‌వేమగిరి చిన్నారిపోతురాజుల నూక రత్నం వేమగిరి విజయలక్ష్మి దేవి పోతురాజుల మేరీ ఒవాడ సంధ్య పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు

# ఘనంగా జగ్గంపేట పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు, జిల్లా వాకర్స్ ఎలెక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ మాస్టర్ పుట్టిన రోజు వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




ప్రజా భూమి జగ్గంపేట




స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లోఘనంగా జగ్గంపేట పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు, జిల్లా వాకర్స్ ఎలెక్ట్ గవర్నర్ తోలేటి సూర్యనారాయణ మాస్టర్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి తోలేటి సూర్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సూర్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ యుటిఎఫ్ జిల్లా నాయకుడిగా ఉపాధ్యాయుడిగా అనేక సేవలందించిన సూర్యనారాయణ ప్రస్తుతం జగ్గంపేట పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా, జిల్లా వాకర్స్ క్లబ్ ఎలెక్ట్ గవర్నర్ పనిచేస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని ముఖ్యంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ నిర్వహిస్తున్న టెట్, మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్ ను నిర్వహించడంలో కీలకపాత్ర పోషించారని మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని వాకర్స్ క్లబ్, పెన్షనర్స్ తరఫున మరెన్నో సేవలందించాలని ఆయన చేస్తున్న సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్రకార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, మారిశెట్టి రాధా, మండపాక అప్పన్న దొర,రాయి సాయి, చంద్రమౌళి వెంకట శాస్త్రి, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ముమ్మిడివరపు సురేష్, కంచుమర్తి రాఘవ, నక్క సత్యనారాయణ, చెలికాని హరి గోపాల్ మంచాల మల్లేశ్వరరావు, కంటే ఉదయ భాస్కర్ చౌదరి, గద్దె మారుతి, జాజుల అచ్యుత్, పడాల బాలాజీ, గొట్టుముక్కల రఘురామరాజు, మంతెన హర్షరాజు, అడపా తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎమ్మెల్ ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 10 నెలలు కావస్తున్న ఎన్నికలలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు ఏమైనాయి మహిళలు శనివారం ఎద్దేవా చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8వ తేదీని పురస్కరించుకుని స్థానిక బాలాజీ సౌక్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ ప్రగతిశీల మహిళా సంఘం నాయకత్వంలో ప్రశ్నిస్తున్న మహిళ సంఘాలు కూటమి ప్రభుత్వం నిద్రమత్తుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారిచ్చిన సూపర్ సిక్స్ పథకాలు వాగ్దానాలు నీటి బుడగలేనా అన్నారు.ఏలేశ్వరం బాలాజీ చౌక్ వద్ద సి పి ఐ ఎం ఎల్. ప్రగతిశీల మహిళా సంఘం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తూ నిరసన ప్రదర్శన చేసారు. జనాభాలో సగ భాగంగా ఉన్న మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే విషయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అయ్యాయని మహిళా సంఘం నాయకురాలు గంటేడి పెద నాగమణి అన్నారు. మహిళా సాధికారిక గురించి గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఉన్న చట్టాలను చిత్తశుద్ధితో అమలు చేసే విషయంలోను రక్షణ కల్పించే విషయంలో తగిన శ్రద్ధ లేదని వారు విమర్శించారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల పేరుతో మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చి 10 నెలలు గడుస్తున్నప్పటి కి ఇంత వరకు తల్లికి వందనం పథకం ఇవ్వలేదని ఆక్షేపించారు. ఉచిత బస్సు సౌకర్యం ఇప్పటి వరకు కనుచుపు మేరకనబటం లేదన్నారు..18. సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 15. వందల రూపాయలు ఇస్తామని మహిళలకు ఇచ్చిన వాగ్దానాలు సూపర్ సిక్స్ పథకాలు నీటి బుడగలే అవుతాయా అని వారు ప్రశ్నించారు.ప్రజలపై వేస్తున్న అధిక ధరల భారాలను కరెంటు చార్జీలతో పాటు స్మార్ట్ మీటర్లు వేసి భారాలను తగ్గించాలని డిమాండ్ చేశారు.మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు పై ప్రగతిశీల మహిళా సంఘం మహిళల పక్షాన నిలబడి రాజీలేని పోరాటాన్ని చేస్తుందని మహిళా సంఘం చేస్తున్న పోరాటానికి ప్రతి మహిళ తోడ్పాటుఅందించాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆర్టీసీ బస్ కాంప్లెక్స్ నుండి ర్యాలీగా మహిళలు బాలాజీ సౌక్ వద్దకి చేరుకుని కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో. ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ వినోద్ మిశ్రా ఆర్గనైజింగ్ కమిటీ కార్యదర్శి కోసిరెడ్డి గణేశ్వరరావు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో మహిళలు గుమ్మడి పాదాలమ్మ కందుల వరలక్ష్మి గంతేటి పెద్ద నాగమణి గునపు వరా లక్ష్మి కందుల . ప్రసాద్. లొపింటి వరలక్ష్మి ఎలమతి మణి పలప సుందరీ దుక్క నూకమ్మ ం పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో విజయం సాధించాలి

## ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజకవర్గ అక్క చెల్లెళ్లకు ఆడపడుచులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. మాజీ మంత్రి ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు నివాసంలో జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా అధ్యక్షతన నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రత్తిపాడు నియోజకవర్గం చేరుకొన్న ముద్రగడ గిరిబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నియోజకవర్గ ప్రజలైన నా ఇంటి అక్కాచెల్లెళ్లకు, ఆడపడుచులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు .రాష్ట్రంలో మహిళలకు వైఎస్ జగన్ పెద్దపీట వేసారని, మహిళలుకు



అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పించారని, రాష్ట్రం లో మహిళలకు గుర్తింపు ఇచ్చిన గుర్తింపు ఇచ్చిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం లో మహిళలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని మహిళలందరూ అన్ని రంగాల్లో విజయం సాధించాలన్నారు.

# ఏలేశ్వరం మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన అధ్యక్షుడుగా కుంపట్ల పాల్ ప్రసాద్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణములోని స్థానిక బెరాకా ప్రార్థన మందిరంలో మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నికలో నూతన అధ్యక్షుడుగా కుంపట్ల పాల్ ప్రసాద్ ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏలేశ్వరం మండల పాస్టర్ ఫెలోషిప్ నూతన అధ్యక్షులుగా కుంపట్ల పాల్ ప్రసాద్ని ముఖ్య కార్యదర్శిగా సంపత్ ప్రభుదాస్ ని మండలంలోని పాస్టర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాస్టర్ ఫెలోషిప్ గౌరవ అధ్యక్షులుగా జాన్ విల్సన్ బాబు,సంఘ ఫౌండర్ ఎస్. ఎలైజా, ఉపాధ్యక్షులుగా ఏబీవీ ప్రసాద్, జాయింట్ సెక్రటరీగా పల్లి నిల్సన్, ట్రెజరర్ గా వాసా సామ్యేల్, జాయింట్ ట్రెజరర్ గా బొన్ కుమార్ పాల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కుంపట్ల పాల్ ప్రసాద్ మాట్లాడుతూ అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, అధ్యక్ష పదవి అంటే నాయకత్వం కాదని సంఘ సభ్యులు అందరితో కలిసి నిర్ణయం తీసుకుని ముందుకెళ్లడం జరుగుతుందన్నారు.మన క్రైస్తవ



సోదరుల పై జరుగుతున్న దాడులను సంఘ సభ్యులు అందరితో కలిసి పోరాడడం జరుగుతుందని నూతన అధ్యక్షులు కుంపట్ల వాల్ ప్రసాద్ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో మిరాకిల్ మినిస్ట్రీ డైరెక్టర్ పి.ప్రవీణ్ పాల్, జిల్లా నాయకులు జోసెఫ్ ఆండ్రూస్ ,రీజనల్ నాయకులు కే. మణికుమార్,మహిళా నాయకురాలు సునీత పాల్ పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు..




ప్రజా భూమి జగ్గంపేట

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునురావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళల ఉద్దేశించి అర్జున్ రావు మాట్లాడుతూ మహిళల రక్షణ పట్ల చట్టాలను పటిష్టంగా అమలు చేయాలన్నారు. మహిళలపై అనేక చోట్ల దాడులు జరుగుతున్న వాటి నివారణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోనడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో మహిళలకు 200 రోజులు పని దినాలు కల్పించి , దినసరి వేతనం 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కోరుకొండ మరిడమ్మ, రొంబ్బల సంకురమ్మ, గుమ్మడి దేవి, బూరుగు గంగ, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు..




# కూటమి ప్రభుత్వం మహిళాలకు అన్నివిధాలా సహాయ సహకారం అందిస్తుంది..

## యువ నాయకుడు భోదిరెడ్డి గోపాలకృష్ణ ( గోపి )

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఏలేశ్వరం పట్టణ యువ నాయకులు బొద్దిరెడ్డి గోపి సూచనల మేరకు ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ అధ్యక్షతన మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొద్దిరెడ్డి గోపి మాట్లాడుతూ ముందుగా ఎమ్మెల్యే సత్యప్రభకు మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం మహిళా డాక్టర్లకు, మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసి, మహిళా వైద్యులకు సిబ్బందికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు.మహిళల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎప్పుడు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు.అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ మాట్లాడుతూ ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ శైలజకు అవార్డు రావడం చాలా గర్వకారణమని,అంతే కాకుండా ఆసుపత్రి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని ఆయన అన్నారు. మహిళా వైద్యులకు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి మహిళా వైద్యులు శైలజ, స్రవంతి,హారిక,లావణ్య, హెడ్ నర్స్ ప్రమీల,



ఆసుపత్రి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ జోన్నడ వీరబాబు,కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు,కోణాల వెంకటరమణ, 9 వ వార్డు ఇంచార్జ్ బుగతా శ్రీను, సామంతుల గోపి,రాతికింద సతీష్,సిరి ఫాస్ట్ ఫుడ్ కృష్ణ,మహిళలు వాగు రజిని,బుగతా భవాని, మామిడి లలిత, అనంతపల్లి రత్నమాల, ఆస్పత్రి ల్యాబ్ టెక్నీషియన్ త్రిమూర్తులు, సిబ్బంది చక్రవర్తి,తదితర మహిళలు ,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో అనాధ వ్యక్తి సత్యనారాయణ ఆత్మ శాంతికై అన్నదానం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం ప్రభుత్వ ఆసుపత్రిలో గత 5 రోజుల క్రితం చనిపోయి అనాధ శవంగా ఉన్న కిర్లంపూడి సూర్యనారాయణఅనే వ్యక్తి ఖనన సంస్కారం చేసిన అనంతరం ఆయన జ్ఞాపకార్థం గా వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆవరణలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు మైరాల నాగేశ్వరరావు తో పాటుగా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ సహకారం తో సూర్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని సుమారు 150 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ అన్నదాన కార్యక్రమాన్ని యువ నాయకులు బొదిరెడ్డి గోపి చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా మైరాల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా యర్రవరంలో అనాధగా తిరుగుతున్న కిర్లంపూడి సూర్యనారాయణ (75) అనే వ్యక్తిని ప్రత్తిపాడు శారదా వయో వృద్ధాశ్రమంలో చేర్పించడం జరిగిందన్నారు.ఆరోగ్యం బాగోకపోవడంతో ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి అతనికి వైద్యం చేయించడం జరిగిందని,సూర్యనారాయణ ఆరోగ్యం క్షీణించడంతో మృతి చెందాడని,అతనికి ఏలేశ్వరంలో అంత్య క్రియలు చేయడం జరిగిందని ఆయన



అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్ వ ా ట ్ల ా డ ు త ూ వివేకానంద సేవా సమితి సభ్యులు చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని ,సేవా దృక్పథంతో ముందుండి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న మైరాల నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువ నాయకులు బొద్దిరెడ్డి గోపి,బుగతా శ్రీను,జొన్నాడ వీరబాబు,సామంతుల గోపి,రాతికింద సతీష్,పెండ్యాల రాజు,గొల్లపూడి త్రిమూర్తులు,సిరి ఫుడ్ కృష్ణ, పందరవాడ శివ,వంకాయల సత్తిబాబు,డి శివ,నానాజీ,చక్రవర్తి, పాల్గొన్నారు.

## ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాభూమి, రాప్తాడు:



మండల పరిధిలోని ఎస్ వి ఐ టి ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ ,చైర్మన్ బీ.వీ.క్రిష్నా రెడ్డి, వైస్ చైర్మన్ వెన్నెపూస రవింద్ర రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎల్ టి శారద హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు నేటి సమాజంలో అన్ని రంగాల్లో ముందుండి పురుషులతో పాటు సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని , మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ.. లింగ సమానత్వాన్ని తెలియజేస్తూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న మహిళలు వేడుకలను జరుపుకుంటారు. మానవజాతి మనుగడకు ప్రాణం పోసేది మహిళ.. ఆకాశంలో సగం, అవకాశాల్లో సగం.. అన్నింటా సగం అంటూ సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలు సాధిస్తున్నారు అని తెలిపారు..అనంతరం వివిధ అంశాలలో జరిగిన పోటీలలో గెలుపొందిన విధ్యార్తినులకి బహుమతులు కళాశాల ఎం డీ వెన్నెపూస రమాకాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ డా.టి.విష్ణు వర్ధన్ అందచెసారు ,ఈ కార్యక్రమం లో ఏ ఓ వీ వెంకట శివా రెడ్డి,కన్వీనర్ ఆఫ్ వుమెన్ ఎంపొర్మెంట్ సెల్ టీ శివలక్ష్మి ఉపాధ్యాయులు ,విధ్యార్తులు పాల్గొన్నారు .

## కంటి జబ్బుల పట్ల జాగ్రత్తలు వహించాలి
### -550 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కంటి జబ్బుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు రేణు, సంగీత లు సూచించారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ట్రినిటీ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బెంగళూరుకు చెందిన శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 550 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా అందులో 245 మందికి ఆపరేషన్లు అవసరమైనట్లు నిర్ధారించారు. అనంతరం ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా మాట్లాడుతూ, అన్ని దానాల కన్నా చూపు ప్రసాదించడం ఎంతో మిన్న అన్న నినాదానికి అనుగుణంగా కంటి జబ్బులతో బాధపడుతున్న వారందరికీ చూపు ప్రసాదించాలన్న ఉద్దేశంతో తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రతినెలా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా బెంగుళూరు శంకర్ కంటి ఆసుపత్రి కి తీసుకెళ్లి శస్త్ర చికిత్స చేయించడంతో పాటు ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గతంలో ఆపరేషన్లు చేయించుకున్న బాధితులకు కంటి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఉషారాణి, వైద్య శిబిర పర్యవేక్షకులు శివ శంకర్, వాలంటీర్ రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సి అండ్ ఐ జి మిషన్ కాంపౌండ్ చర్చి నూతన కార్యవర్గం ఎంపిక




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని సి అండ్ ఐ జి మిషన్ కాంపౌండ్ చర్చి సంఘ నిర్వహణ బాధ్యతల కోసం శనివారం సంఘ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు సంఘ పాస్టర్, అధ్యక్షులు రెవ. డాక్టర్ స్టీఫెన్ రాజు తెలిపారు. సంఘ కార్యదర్శిగా డాక్టర్ ఏ. నాగేంద్ర కుమార్, కోశాధికారిగా జె. సాల్మన్ రాజ్, సహకార్యదర్శిగా పి. అరుణ్ కుమార్, సహ కోశాధికారిగా కె. దేవరాజ్, గాస్పల్ కో ఆర్డినేటర్ గా హెచ్. ఆంజినేయులు, సండే స్కూల్ కోఆర్డినేటర్ గా బి. రూబేన్ పాల్, గౌరవ సభ్యులుగా యస్. జార్జ్ బాబులను ఎన్నుకున్నారు. వీరు రాబోయే రెండు సంవత్సరములు సంఘ కార్యవర్గ బాధ్యతలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## కిరికెర పంచాయతీకి ఉత్తమ అవార్డు
### -కేంద్ర గ్రామీణాభివృద్ధి కమిషనర్ నుండి అందుకున్న సర్పంచ్ భాగ్యమ్మ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం కిరికెర పంచాయితీ సర్పంచ్ వైఎన్ భాగ్యమ్మ ఉత్తమ మహిళా సర్పంచ్ అవార్డు అందుకుంది. శనివారం ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమిషనర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా పంచాయతీ స్వశక్తి అధినేత్రి ఉత్తమ పురస్కారంను అందుకుంది. ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినో త్సవ వేడుకల్లో రాష్ట్రం నుండి 6 మంది మహిళ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లా నుండి కిరికెర గ్రామపంచాయతీ సర్పంచ్ వై ఎన్ భాగ్యమ్మ ఒక్కరే పాల్గొన్నారు. అక్కడ జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ వై ఎస్ భాగ్యమ్మ మహిళా సాధికారత, ఫ్రెండ్లీ ఉమెన్, గ్రామ పంచాయతీల అభివృద్ధి గురించి క్లుప్తంగా ప్రసంగించారు. జాతీయ స్థాయిలో జరిగినహిళా దినోత్సవ వేడుకల్లో ఎంతో మంది మహిళా మేధావులు పాల్గొన్నారు. భాగ్యమ్మ చేసిన ప్రసంగం అక్కడున్న మహిళలను ఎంతగానో ఆకట్టుకుంది. దీంతో కేంద్ర ప్రభుత్వం పెద్దలు స్పందించి కేంద్ర ప్రభుత్వ అవార్డు అందించడానికి ఈమె పేరు ఎంపిక చేసినట్లు భాగ్యమ్మ తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సర్పంచ్ అవార్డు అందుకోవడంతో పాటు దేశ రాజధానిలో తనదైన శైలిలో ప్రసంగించి, పంచాయితీ పేరును దేశా వ్యాప్తంగా చాటినందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న సర్పంచులు, పంచాయితీ ప్రజలు ఆమెను అభినందించారు.

## రూ.3 కోట్లతో కొత్త చెరువు రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

**ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవ**
**అండర్ పాస్ రహదారిని పరిశీలించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె**
**కృతజ్ఞతలు తెలిపిన కొత్త చెరువు రైతులు**

ప్రజాభూమి ప్రతినిధి,కొత్త చెరువు:



కొత్త చెరువు రైతుల సౌకర్యార్థం రూ.3కోట్లతో రైల్వే పాస్ నిర్మాణ పనులు కు సెంట్రల్ రైల్వే అధికారులు ఆమోదం తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక చొరవతో రైతుల పొలాలకు వెళ్లేందుకు కొత్త చెరువు రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర సహాయమంత్రి సోమన్న ఆదేశాల మేరకు బెంగళూరు సదరన్ రైల్వే అధికారులు శనివారం కొత్తచెరువు కు విచ్చేశారు. రైల్వే అండర్ పాస్ కింద భారీగా నిలుస్తున్న వర్షపు నీరు బయటకు పంపించేందుకు ప్రత్యేక పైప్లైన్ ను ఏర్పాటు చేయనున్నారు అదేవిధంగా రైతుల పొలాలకు వెళ్లేందుకు రైల్వే లైన్ కింద 20 అడుగుల వెడల్పుతో 11 అడుగుల ఎత్తుతో అదనంగా నూతన అండర్ పాస్ నిర్మాణానికి కేంద్ర రైల్వే అధికారులు రూ.3 కోట్లతో పనులు చేపట్టి అత్యంత త్వరగా పనులు పూర్తి అయ్యేలా రైల్వే అధికారులు తీసుకున్నారు. కేంద్ర రైల్వే అధికారులు ఆమోదించిన ఈ పనులను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి రైల్వే ఇంజనీరింగ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక చొరవతో కేంద్ర సహాయ మంత్రి సోమన్న ప్రత్యేక కృషితో ఈకొత్తచెరువు రైతుల ప్రయోజనాల కోసం కొత్త చెరువు పెనుకొండ రహదారి లో ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద భారీగా నిలుస్తున్న వర్షం నీరును తొలగించి ప్రత్యేక పైపులైన్ తో బయటికి పంపే పనులు మంజూరైనందుకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,కేంద్రమంత్రి సోమన్న గారికి రైల్వే ఇంజనీరింగ్ అధికారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా రైతుల పొలాలకు వెళ్లేందుకు అదనంగా నూతన అండర్ బ్రిడ్జి మంజూరైందని ఈ పనులు అత్యంత త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఈ పాత అండర్ పాస్ కింద నిలబడే వర్షపు నీరు ప్రత్యేక పైప్లైన్లు మూడు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. కొత్తచెరువు రైతుల కళా సహకారమైనందుకు కేంద్ర రైల్వే మంత్రికి, కేంద్ర రైల్వే అధికారులకు, ఇంజనీరింగ్ అధికారులకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కొత్తచెరువు ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైల్వే నూతన అండర్ పాస్ నిర్మాణము మరియు పాత రైల్వే వంతెన కింద నిలుస్తున్న వర్షం నీరును బయటకు పంపేందుకు ప్రత్యేక పై ప్లాన్ ఏర్పాటుకు కృషిచేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి కొత్తచెరువు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైల్వే సీనియర్ డివిజనల్ ఇంజనీర్ పరిషత్ గుప్తా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ రామ్మోహరావు , పుట్టపర్తి రైల్వే సెక్షన్ ఇంజనీర్ గంగాధర్ ,సెక్షన్ ఇంజనీర్ సతీష్ లోకేష్ ,కొత్తచెరువు టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గంతో కక్షిదారులకు ఎంతో ప్రయోజనం-జాతీయ మెగా లోక్ అదాలత్ లో 255 కేసులు పరిష్కారం

### -అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడం ద్వారా కక్షిదారులకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక న్యాయస్థానాలలో జాతీయ మెగాలో క్ అదాలత్ నిర్వహించి 255 కేసులు పరిష్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అదనపు జూనియర్ సివిల్ జడ్జి లలితా లక్ష్మి హారిక కోట, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలతో కలిసి అదనపు జిల్లా జడ్జి లోక్ అదాలత్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కక్ష దారులు వ్యయప్రయాసాలకు గురి కాకూడదన్న ఉద్దేశంతో ఉన్నత న్యాయస్థానాలు రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించేందుకు లోక అదాలత్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇరువర్గాలు సామరస్య పూర్వకంగా చర్చించుకుని కేసులను పరిష్కరించుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ఈ విషయంలో న్యాయ వాదులు కూడా కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకర్లు, బిఎస్ఎన్ఎల్, మున్సిపాలిటీ తదితర ప్రభుత్వ శాఖల్లో దీర్ఘకాలికంగా పరిష్కారానికి నోచుకోని సమస్యలను లోక్ అదాలత్ లలో పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం మూడు బెంచ్ లను ఏర్పాటు చేసి వివిధ రకాల 255 కేసులు పరిష్కరించారు. రూ.1,23,50,000 విలువచేసే 9 సివిల్ కేసులు పరిష్కరించగా ఆరు ప్రమాద బీమా కేసులు ద్వారా రూ.44,35,000లకు పరిష్కారమయ్యాయి. అదేవిధంగా 66 ఐపిసి కేసులు, 92 మద్యం కేసులను పరిష్కరించి రూ.4,74,025 అపరాధ రుసుం విధించారు. 9 ఇసుక అక్రమ రవాణా కేసులను పరిష్కరించి రూ. 28000 అపరాధ రుసుం విధించారు. రెండు భరణం కేసులను పరిష్కరించి బాధితులకు రూ. 10 లక్షలు ఇప్పించారు. అదే విధంగా మూడు గృహహింస కేసులు పరిష్కారమయ్యాయి. ఒక చెక్ బౌన్స్ కేసును పరిష్కరించి బాధితుడికి రూ.1.20 లక్షలు ఇప్పించారు. కాగా రూ.61,700 విలువ చేసే తొమ్మిది ప్రీలిటిగేషన్ కేసులు పరిష్కరించారు. ఇకపోతే 58 చిన్నపాటి కేసులను పరిష్కరించి రూ.1,12,100 జరిమానా విధించారు. ఇందులో భాగంగా హాజరైన వారందరికీ భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ నగేష్, ఏజిపి శ్రీనివాస్ రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, లోక అదాలత్ సభ్యులు నాగరాజు, సతీష్, సుధాకర్, నవేరా, ఉదయ్ సింహారెడ్డి, సంతోషి కుమారి లతోపాటు లోక్ అదాలత్ సిబ్బంది హేమావతి, శారద న్యాయవాదులు, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం -మెప్మా పనితీరు బేష్ :జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మహిళలు అన్ని రంగాలలో రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. మహిళా సంక్షేమం, అభివృద్ధి, భద్రత కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అవగాహన చేసుకుని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లాలో పట్టణ పేదరిక నిర్మూల సంస్థ మెప్మా పనితీరు సంతృప్తికరంగా ఉందని తెలిపారు. శనివారం పుట్టపర్తి బ్రాహ్మణపల్లి సాయి శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్ ను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రాంతంలో స్వయం సహాయక సంఘ సభ్యుల ఆర్థిక బలోపేతం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి మెప్మా మహిళా సంఘ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మెప్మా ద్వారా నిర్దేశించబడిన వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జిల్లాలో బ్యాంకు రుణాలను 222 స్వయం సహాయక సంఘాలకు రూ. 18. 92 కోట్లు ఆర్థిక రుణం ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. మెప్మా సంస్థ ద్వారా ప్రభుత్వ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పట్టణ స్వయం సహాయక సంఘ సభ్యులు వారి జీవనోపాదులను మెరుగుపరుచుకోవాలని పేద మహిళలు సుస్థిర ఆర్థిక అభివృద్ధికి ఎదగాలని సూచించారు. అలాగే కుటుంబంలోనే పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని తద్వారా పేద కుటుంబాలను పిల్లలు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని కలెక్టర్ సూచించారు. అనంతరం స్టాల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ సెక్టార్ సర్వీసు సెక్టార్ హ్యాండీక్రాఫ్ట్, ఇతర జీవనోపాదుల యూనిట్లను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజలు కూడా మెప్మా ద్వారా ఉత్పత్తి అవుతున్న వస్తువులను, ఫుడ్ సెక్టార్ సర్వీస్ సెక్టార్లను, హ్యాండీక్రాఫ్ట్ లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. జిల్లాలో మెప్మా ద్వారా మరింతగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా ఉమ్మడి జిల్లాల ఏవో పద్మావతి, గంగులయ్య పాల్గొన్నారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజును గడువు పొడిగించాలి-ఎస్ఎఫ్ఐ నాయకుల డిమాండ్

ప్రజాభూమి హిందూపురం టౌన్




డిగ్రీ సెమిస్టర్ పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లించేందుకు గడువు పొడగించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.అదే విధంగాకళాశాల ఫీజులకు సంబంధం లేకుండా డిగ్రీ సెమిస్టర్ పరీక్ష ఫీజును కట్టించుకోవాలని కోరారు. శనివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ, జిల్లాలో 7000 మంది విద్యార్థులు ఉంటే రెండు వేల మంది కూడా ఇంకా పరీక్ష ఫీజులు చెల్లించలేదని తెలిపారు. డిగ్రీ పరీక్ష ఫీజు, అప్పర్ అప్లోడ్ చేయడం కోసం సమయం పొడిగించాలని కోరారు. శ్రీకృష్ణదేవరాయ ఎస్కే యూనివర్సిటీ పరిధిలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులు దాదాపు 7వేలకు పైగా ఉండగా సోమవారం విద్యార్థులకు డిగ్రీ సెమిస్టర్ ఫీజు చివరి రోజున కావడంతో అప్పర్ ఐడి ఎన్ రోల్ చేసుకోవడంలో తీవ్ర ఆలస్యం అవుతుండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, పరీక్ష ఫీజు చెల్లించడానికి గడువు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఇబ్బందులు గుర్తించి ఎస్కే యూనివర్సిటీ రిజిస్టర్ రమేష్ బాబు, ఎగ్జామినేషన్ కంట్రోలర్ లోకేష్ గారు డిగ్రీ పరీక్ష ఫీజు విద్యార్థులు చెల్లించడానికి గడువు పెంచాలని కోరారు.

## బిజెపి జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం



అంతర్జాతీయ మహిళా దినోత్సవం జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించడమైనది. బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షులు బ్రహ్మకల్ అనంత కుమారి మాట్లాడుతూ ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా బీజేపీ కార్యాలయంలో కార్యక్రమం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీమతి సురవరం గీతామాధురి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, భేటీ పడావో బేటి బచావో రాష్ట్ర కన్వీనర్ మల్లేశ్వరి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు వనగొంది విజయలక్ష్మి, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కె చంద్రకళ, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రత్యూష, రాయదుర్గం పట్టణ మహిళ మోర్చా అధ్యక్షురాలు శకుంతలమ్మ, ప్రధాన కార్యదర్శి హరిత, కూడేరు మండలం మహిళా మోర్చా అధ్యక్షురాలు అనసూయ, ప్రధాన కార్యదర్శి హరిత, జిల్లా ఇంచార్జ్ సౌభాగ్య దగ్గుపాటి, కో ఇన్చార్జి కృష్ణవేణి, డాక్టర్ సైకాలజిస్ట్ మాధవి లత, కర్ణాటక సంగీతం విద్వాంసురాలు లతాశ్యాం, రేణుక, జానకి, రమదేవి ద్వాక్రా ఆర్పీలు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## మార్షల్ ఆర్ట్స్ పై అవగాహన పెంచుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ప్రస్తుత సమాజంలో ఆత్మ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ పై అవగాహన పెంచుకోవాలని మండల విద్యాశాఖ అధికారి గంగప్ప పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగంతకుడు మీ ముందుంటే మిమ్మల్ని కాపాడే రక్షణ మార్గాలు తెలుసుకోవాలన్నారు. రూపేష్ వెల్ఫేర్ సొసైటీ కరాటే మాస్టర్ ఫిరోజ్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మాయిలు, మహిళలు తమ భద్రతకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే, మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి స్వీయ రక్షణ పద్ధతులను తెలుసుకోవడం చాలా ముఖ్యమని తెలిపారు. కలెక్టర్, డీఈఓ,సర్వ శిక్షా అభియాన్ ఆదేశాల మేరకు ఆత్మరక్షణ విద్య ను పాఠశాలల్లో ప్రారంభించినట్లు తెలిపారు. ప్రస్తుతం మహిళలు,యువతులు, బాలికలపై లైంగిక వేధింపులు పెరిగిననేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులకు కరాటేశిక్షణ ఇవ్వాలని విద్యాశాఖ నిర్ణయించిందన్నారు. ఏదైనా విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు బాలికలు తమనుతాము రక్షించుకునేందుకు ఆత్మరక్షణ విద్యలో నైపుణ్యంఅవసరమని గుర్తించిన విద్యాశాఖ ఈ దిశగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. విద్యార్థినులు మార్షల్ ఆర్ట్స్ లో శిక్షణ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కరాటే మాస్టర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా



ప్రజాభూమి పోరుమామిళ్ల: బ్లెస్డ్ బ్రయాన్ అనాధాశ్రమం నందు మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న బద్వేలు శాసనసభ్యురాలు డాక్టర్ సుధమ్మ మహిళాదినోత్సవ వేడుకలు శనివారం స్థానిక మదర్ థెరెసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లెస్డ్ బ్రయాన్ అనాధాశ్రమంలో సమస్త ప్రతినిధులు ఆదూరి ఆరోగ్య రాణి రెడ్డి, రోజులీనారెడ్డి డాక్టర్ అమితా రెడ్డి, డాక్టర్ మౌనిక రెడ్డి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బద్వేల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మని సత్కరించి ఈ కార్యక్రమంలో ఆటల్లో పాల్గొని బహుమతులు గెలిచిన మహిళలందరికీ బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు ఇప్పుడు అన్ని రంగాలలో చురుగ్గా ముందుగా ఉన్నారని ఇంటిపట్టునే ఉండటమే కాకుండా ఇంటిని చక్కబెడుతూ కుటుంబ ఆర్థిక పరిస్థితికి తోడ్పడుతూ అనేక రంగాల్లో ముందంజలో ఉండాలని మహిళలందరికీ సూచించారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న మదర్ థెరెసా ఫౌండేషన్ కి మహిళలు అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు మహిళా దినోత్సవం గుర్తు చేసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటలు పెట్టి అందర్నీ ఉత్తేజపరుస్తున్నందుకు చైర్మన్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డిని, చిత్త గిరి ప్రణీత్ రెడ్డిని, సమస్త ప్రతినిధులందరినీ అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళలు ఆశ్రమ చిన్నారులు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు.

## స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు

### అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డ్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి



ప్రజాభూమి పోరుమామిళ్ల : డాక్టర్ ఎస్.వి.వి. ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలోని లిటిల్ ఏంజెల్ స్కూల్ నందు శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రముఖ సర్జన్ ఎస్. కళ్యాణ చక్రవర్తి, డాక్టర్ మృదుల నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్మిక ఉద్యమం నుండి పుట్టుకొచ్చిందని దీనిని ఐక్యరాజ్యసమితి 1980వ సంవత్సరంలో గుర్తించి నిర్వహించడం జరిగిందన్నారు. స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు అసలు సృష్టి లేదు అన్నారు. ఇంట్లోనూ వృత్తిలోనూ రాజకీయాలలో ఒకప్పుడు వెనుకబాటు తనం ఉండేదని ఇప్పుడు అన్ని రంగాలలో మగవారికి సమానంగా ముందుకు వస్తున్నారని అభినందనీయమని తెలిపారు. అనంతరం డాక్టర్ మృదుల, ఓఎల్ఎఫ్ సిస్టర్ జసింత, ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ సుప్రజా, వివేకానంద ఆశ్రమం నిర్వాహకురాలు రామ తులసి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ ఉమామహేశ్వరిలను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లిటిల్ ఏంజెల్ కరెస్పాండెంట్ రంగాచారి, టీచర్ ప్రసాద్, టీచర్ సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి.

### రాజంపేట జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్,




ప్రజాభూమి ఒంటిమిట్ట: మహిళలు అన్ని రంగాలలో రాణించాలని రాజంపేట జిల్లా మూడవ అదనపు న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాజంపేట న్యాయస్థానామందు శనివారం న్యాయమూర్తి ప్రవీణకుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.దేశ చరిత్రలో మహిళల గొప్పతనము గురించి వివరించారు. ఈ సమావేశములో సీనియర్ సివిల్ జడ్జి కేశవ, జూనియర్ సివిల్ జడ్జి భార్గవి ,సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ ,ఏ పి పి రసూల్ రెహానాఏ జి పి మౌనిక మహిళా న్యాయవాదులు సులోచన ,సాయిప్రశాంతి ,సరిత ఆశా ప్రియా బార్ ప్రెసిడెంట్ నాసరుద్దీన్ మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ,సీనియర్ న్యాయవాదులు కృష్ణకుమార్,హనుమంతునాయుడు,ఎస్ బి ఐ మేనేజర్ పుష్పలత తదితరులు ప్రసంగించారు. కార్యక్రమములో న్యాయవాదులు వెంకటసుబ్బయ్య కాశీ,శ్రీనివాసులు,పాపయ్య తదితరులు పాల్గొన్నారు. చివర మహిళా న్యాయవాదులు, మహిళా న్యాయస్థాన సిబ్బందిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో న్యాయస్తాన సిబ్బంది చెంద్రాయుడు ప్రసాద్ రమణ చంద్రమౌళి విజయ్ తదితరులు పాల్గొన్నారు

## వాచ్‌మెన్ రంగయ్య మృతదేహానికి రీ పోస్టుమార్టం



ప్రజాభూమి, పులివెందుల: వైయస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షి వాచ్మెన్ రంగయ్య మృతి పై పలు అనుమా నాలు ఉన్నాయంటూ ఆయన భార్య పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం విధితమే ఈ నేపథ్యంలో రంగన్న మృతి గల కారణాలను సమగ్రంగా విచా రించడం కోసం కడప ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేక సిట్ బృందాన్ని ఏర్పాటు చేశారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న రంగయ్య మృతి పై పలు అనుమానాలు రావడంతో సిట్ ఆధ్వర్యంలో సమగ్ర విచారణ చేపట్టారు. అందులో భాగంగా పట్టణంలోని లయోల డిగ్రీ కళాశాల సమీపంలో అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు,జమ్మల మడుగు డిఎస్పి వెంకటేశ్వర్లు,రెవిన్యూ అధికారు లు పులివెందుల ఎమ్మార్వో నజీర్ అహ్మద్ విఆర్వోల సమక్షంలో రంగయ్య మృతదేహాన్ని వెలికి తీయించి డాక్టర్ దినేష్,మౌనిక, తిరుపతి ఎఫ్ ఎస్ ఎల్ టీం, కడప వైద్య బృందంతో బృందం పాటు ఫోరెన్సిక్, నిపుణుల బృందం సభ్యులు రీ పోస్టుమార్టం నిర్వహించారు.

## మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి

### - వికాస్ స్కూల్ వ్యవస్థాపకుడు నజీర్ బాషా




ప్రజాభూమి, వేంపల్లె: అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా మహిళలకు అవకాశాలు కల్పించాలని స్థానిక వికాస్ స్కూల్ వ్యవస్థాపకుడు షేక్ నజీర్ బాషా అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను శాలువతో సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు సాధికారత సాధించినప్పుడే ప్రపంచ అభివృద్ధి, దేశాభివృద్ధి సాధ్య పడుతుందన్నారు. ఆర్థిక బలోపేతమయితే కుటుంబ వ్యవస్థ కూడా బలపడుతుందని అభిప్రాయపడ్డారు. మహిళలను ఒక తల్లిగా, అక్క చెల్లెమ్మగా భావించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ షేక్ రఫీయా, ఉపాధ్యాయులు పద్మా, అశ్వాన, అబీదా తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల భూసమస్యలను త్వరితగతిన పూర్తి చేయండి

**ముస్లిం సోదరులకు అన్ని విధాలా అండగా ఉంటాం**

**ఆర్డీవో చెన్నయ్యకు వినతిపత్రాన్ని అందజేసిన బీటెక్ రవి**



ప్రజాభూమి, పులివెందుల: పులివెందులలో ముస్లింలకు ఇచ్చిన భూములను సర్వే చేసి వారి హద్దులు వారికి చూపించాలని ఆర్డిఓ చెన్నయ్య కు శనివారం ఆర్డీవో కార్యాలయం లో పులివెందుల టిడిపి ఇంచార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరుల ఇనామ్ భూసమస్యలను పరిష్కారం చేయాలని ఆయన కోరారు. కొంతమంది రైతులు మసీదులకు ఇచ్చిన స్థలాలను ఆక్రమించుకొని పంటలు పండించుకుంటున్నారన్నారు. రైతులతో కూడా మాట్లాడడం జరిగిందని వారి హద్దులు ఎక్కడికి వస్తాయో చూపిస్తే మా హద్దులలో మేము భూములు సాగు చేసుకుంటామని మసీదుకు సంబంధించిన భూములు మాకు అవసరం లేదని రైతులకు చెప్పడం జరిగిందన్నారు.పులివెందుల మున్సిపాలిటీ లోని ముస్లిం సోదరులు నమాజ్ చేసుకోవడానికి ఇబ్బందిగా ఉంది మసీదు లు దూరం ఉండటం వల్ల వారు అక్కడికి వెళ్లి నమాజ్ చేసుకోవాలంటే ఇబ్బందిగా ఉందని కొత్త మసీదు ల నిర్మాణానికి వారికి కేటాయించిన స్థలాలను కొలతలు వేసి చూపించాలన్నారు. కొంతమంది వ్యక్తులు మసీదులకు ఇచ్చిన స్థలాన్ని ఆక్రమించు కుంటున్నారని వారికి సంబంధించిన పత్రాలను పరిశీలించి చూడాలన్నారు.పులివెందుల మున్సిపాలిటీ కొత్తగా ఎవరికి ఇబ్బంది లేకుండా కొత్త మసీ దులను నిర్మిస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో స్పందిస్తూ సోమవారం మసీదులకు సంబంధించిన స్థలాలను కొలతలు వేసి వారికి ఉన్న హద్దుల వరకు చూపిస్తామని ఆయనకు మాటిచ్చారు. అలాగే ఎవరైనా మసీదులకు సంబంధించిన స్థలాలను ఆక్రమించుకొని ఉంటే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండాన్యాయం చేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ మహబూబ్ బాషా, కాశీం వలి, బాబా ఫక్రుద్దీన్, నల్లగారి భాస్కర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి,మైనార్టీ నాయకులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వైభవంగా మహా సంప్రోక్షణ

**విమాన గోపురంపై స్వర్ణ కలశ ప్రతిష్ట - ఆధ్యాత్మిక శోభను ప్రసరింపజేసిన మహోత్సవ ఘట్టం**

**భక్తుల హృదయాలను పులకింపచేసిన సహస్రకలశాది దేవతా హోమం**





ప్రజాభూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో మహా సంప్రోక్షణ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విమాన గోపురంపై స్వర్ణ కలశ ప్రతిష్ట అత్యంత విశిష్ట ఘట్టంగా నిలిచింది. వైదిక పద్ధతిలో నిర్వహించిన ఈ కార్యక్రమం ఆలయ పవిత్రతను మరింతగా పెంచింది.

స్వర్ణ కలశ ప్రతిష్ట – వైభవోపేతంగా జరిగిన వేడుకలువైదిక సంప్రదాయం ప్రకారం ఆలయ గోపురం పైన స్వర్ణ కలశాన్ని ప్రతిష్ఠించడం అత్యంత శాస్త్రోక్తమైన ఘట్టం. ఇది ఆలయానికి కీర్తిని తెచ్చి, భక్తులకు మంగళప్రదంగా నిలుస్తుంది.ఉదయం ప్రత్యేక పూజలు, సహస్రకలశాది దేవతా హోమం అనంతరం, వేద మంత్రోచ్చారణల నడుమ ఆలయ విమాన గోపురానికి స్వర్ణ కలశాన్ని ప్రతిష్ఠించారు. ఈ వేడుకలో వేదపండితులు, అర్చకులు విశేషంగా పాల్గొని గోపుర శుద్ధి, మహాస్నపనం నిర్వహించారు. సహస్రకలశ తీర్థంతో గోపుర కలశానికి అభిషేకం చేసి, స్వామివారి కృపాక టాక్షాన్ని ప్రార్థించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు "శ్రీరామ జయరామ జయజయ రామ" నినాదాలతో ఆధ్యాత్మికశోభను మరింత పెంచారు.

.లిసహస్రకలశాది దేవతా హోమం విశిష్టత: సహస్రకలశాది హోమం అనేది మహా సంప్రోక్షణలో కీలకమైన అధ్యాయంగా పరిగణించబడుతుంది. దేవతా శక్తులను ఆహ్వానించి, వారి అనుగ్రహాన్ని పొందేందుకు వేదసంప్రదాయంలో విశేష ప్రాముఖ్యత కలిగిన ఈ హోమం, ఆలయ మహిమను సుదీర్ఘ కాలం పాటు శోభాయమానంగా ఉంచే శక్తిని కలిగి ఉంటుంది.

హోమ విధానం – ఆధ్యాత్మిక శక్తుల ఆవాహనం: వేదపండితులు మంత్రోచ్చారణల మధ్య 1001 కలశాలలో పవిత్ర జలాలను భద్రపరిచారు. ఈ కలశాలకు సప్తతీర్థాల నుంచి నీటిని సేకరించి, దానిని గంధ, పుష్ప, ధూప దీపాదులతో సంపూర్ణ పవిత్రతతో భగవంతునికి అర్పించారు. హోమకుండంలో పంచగవ్య, నవరత్నాలు, ఆశ్వత్థ పత్రాలు, విశిష్ట ఔషధ ద్రవ్యాలు సమర్పించి, భగవత్ప్రసాదాన్ని కోరారు. ఆదిత్య, సోమ, అగ్ని, వాయు, వరుణ, ఇంద్ర, విశ్వదేవతలు తదితర దేవతలను ఆహ్వానిస్తూ హోమజ్వాలలు అగ్నిలో వికసించాయి. హోమ అనంతరం వేద మంత్రోచ్చారణల నడుమ కలశాల తీర్థాన్ని స్వామివారి మూలవిరాట్టుకు అభిషేకం చేశారు. సహస్రకలశాల నుంచి పారిన పవిత్ర జలధారలతో ఆలయం ఆధ్యాత్మిక పవిత్రతను పొందింది.

మహా సంప్రోక్షణలో జరిగిన ఇతర వైదిక కార్యక్రమాలు చతుఃస్థానార్చనము – ఆలయంలోని వివిధ పుణ్యక్షేత్రాలలో స్వామివారి ప్రత్యేక పూజలు తదితర కార్యక్రమాలను నిర్వహించారు ఈ మహా సంప్రోక్షణ ఉత్సవాన్ని టీటీడీ ఆగమ సలహాదారులు మరియు ప్రధాన కంకణబట్టర్ రాజేష్ స్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఆలయ డెప్యూటీ ఈవో నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ నవీన్, ఇతర అధికారులు,ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే మహిళా దినోత్సవ లక్ష్యం- ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె: మహిళలు ఆర్థిక, సామాజిక, రాజకీయ సాధికారత సాధించడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవ లక్ష్యమని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆ దినోత్సవాన్ని కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. జడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం శివమునెమ్మ, ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వర్ణలత లను శాలువతో సత్కరించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ భగవంతున్ని సృష్టిలో స్త్రీ, పురుషులు సమానమన్నారు. కానీ పరిణామ క్రమంలో స్త్రీల పట్ల వివక్ష ఎక్కువైందన్నారు. మాతృగర్భం నుండి కాలగర్భంలో కలిసిపోయే వరకు వివక్ష కొనసాగుతూనే ఉందన్నారు. ఆడ శిశువుల భ్రూణ హత్యలు, స్త్రీలపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. వీటిని రూపు మాపడమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం లక్ష్యమన్నారు. కాంగ్రెస్ మొదటి నుంచి మహిళా సాధికారతకు కృషి చేస్తుందన్నారు. విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, డ్వాక్రా సంఘాలు, ఐసీడీఎస్ లను స్థాపించినట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం, మహాశక్తి, డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల మేర సున్నావడ్డీ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ, ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, రాజా, బద్రి, రమణ, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మానవజాతి సృష్టికి మనుగడకు అపురూప శక్తి మహిళ :సంసార సాగరంలో మీకు మీరే సాటి

### మహిళలను సన్మానించిన మున్సిపల్ చైర్మన్



ప్రజాభూమి, పులివెందుల: సంసార సాగరంలో మీకు మీరే సాటి, ఓర్పు నేర్పు ఓదార్పుకు అమ్మగా, ఇల్లాలిగా, అక్కగా, చెల్లిగా, ఆత్మీయతతో అనురాగాన్ని పంచే అమృతమూర్తు లు మహిళలే అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కమిషనర్ రాముడు, వైస్ చైర్మన్ హాఫీజ్, పట్టణ కన్వీనర్ గంగాధర్ రెడ్డిలు అన్నారు. శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సి పల్ కార్యాలయంలో సన్మాన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ చరణ్య రెడ్డి, డాక్టర్ గంగాదేవి, డాక్టర్ జ్యోతి, డాక్టర్ శాలిని, సి ఓ నాగలక్ష్మి లను వారు దుష్యాల్వాలతో సత్కరించి కుంకుమ గాజులు, చీర, జాకెట్టు అంద జేశారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న మహిళ కార్మికులకు, మెప్మా మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కొంతమంది అబద్ధాలు చెప్తే ఆడపిల్లలు పుడతారు అంటారు కానీ అబద్ధాలు చెప్తే కాదు ఎంతో పుణ్యం చేసి ఉంటే ఆడపిల్లలు పుడతారన్నారు.ఈ కార్య క్రమంలో మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ మండల సర్వసభ్య సమావేశం

ప్రజా భూమి ఒంటిమిట్ట: ఒంటిమిట్ట,మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నాడు జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం కోరం లేక పోవడంతో వాయిదా పడినట్లు ఎంపీడీవో కే ఆర్ ఎం ప్రసాద్ తెలిపారు. కోరంకు అవసరమైన ఎంపీటీసీ సభ్యులు సమావేశమునకు హాజరుకాక పోవడంతో సమావేశాన్ని నిర్వహించడం సాధ్యపడలేదన్నారు. తదుపరి సమావేశ తేదీ త్వరలో ప్రకటించనున్నట్లు ఆయన వివరించారు.

## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

ప్రజా భూమి, వేముల: నేడు వేముల మండలంలోని పలు గ్రామాల్లో మరమతుల కారణంగా , వేల్పుల ,మబ్బు చింతలపల్లె సబ్‌స్టేషన్ పరిధిలో 33 కెవి నందు నేడు ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సబ్ స్టేషన్ పరిధిలో పూర్తిగా అన్ని ఫీడర్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున ఆ గ్రామ ప్రజలు రైతులు విద్యుత్ అధికారులకు సహకరించవలసిందిగా ఎలక్ట్రికల్, ఏ ఈ శ్రీనివాసులు తెలిపారు

## మహిళలంతా అన్ని రంగాలలో మరింత చైతన్య వంతులై ముందుకు రావాలి




ప్రజాభూమి, ప్రొద్దుటూరు: విద్య, వైజ్ఞానిక, సామాజిక రంగాలలో మహిళలంతా మరింత చైతన్య వంతులై ముందుకు రావాలని పురుషులతో సమానంగా ప్రముఖ గైనకాలజిస్ట్ వల్లంకొండు అనూష పిలుపునిచ్చారు. శనివారం సర్వోదయ ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్ మెంట్ సొసైటి ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ విద్య, వైజ్ఞానిక, సామాజిక రంగాలలో మహిళలంతా మరింత చైతన్య వంతులై ముందుకు రావాలని, తద్వారా దేశభివృద్ధికి తొడ్పాడాలని పిలుపునిచ్చారు. వైద్యధికారి డాక్టర్ నల్లబల్లి హిమబిందు మాట్లాడుతూ మహిళల పట్ల చిన్నచూపు చూడక సమాజంలో ఆడ మగ సమానం అన్నారు. మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారు అన్నారు. అలాగే సిర్డ్ సొసైటీ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ పి సి పి ఎన్ డి టి యాక్ట్ గురించి అవగాహన కల్పించారు. పుట్టే బిడ్డ ఆడ మగ అని అడగడం చెప్పడం చట్టరీత్యా నేరం అన్నారు. అనంతరం డాక్టర్స్ ను సిర్డ్ ద్వారా మెమెంటో ద్వారా సన్మానించారు. అనంతరం పురవీదుల్లో ర్యాలీ తిరుగడమైనది. ఈ కార్యక్రమం లో సొసైటీ కార్యదర్శి ఒంటెద్దు చెన్నమ్మ, సభ్యులు రమణమ్మ, గంగభవాని మరియు వార్డ్ హెల్త్ సెక్రటరీ లు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లయోలా పబ్లిక్ స్కూల్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం లయోలా పబ్లిక్ స్కూల్, వారు అంతర్జాతీయ మహిళా దినోత్సవమును స్కూలునందు అంగరంగవైభవముగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా శ్రీమతి పి.ఏ. విజయ రత్నకుమారి, ఇన్చార్జి ఎస్టీఓ.శ్రీమతి గోళ్ళ వరలక్ష్మి, వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్, మల్టిపుల్ డాక్టర్ అన్నా స్ఫూర్తి, ఎం.డి హోమియో కుమారి దీప్తి మిస్ తెలంగాణ శ్రీమతి పి. అరుణఎక్స్ ఎం.పి.పి వీరారెడ్డి రిటైర్డ్ ప్రొఫెసర్యం. చంద్రశేఖర రెడ్డి జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రెడ్డి ఇంగ్లీష్ టీచర్ జెడ్ పి. హెచ్. ఎస్ పి. చెంచి రెడ్డి లయోలా కరస్పాండెంట్ వీరందరూ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవమనేది హక్కుల సాధికారత సమానత్వం కోసం మహిళలు చేసే పోరాటానికి సంకేతముగా జరుపుకునే రోజు అని మహిళలను గురించి ప్రసంగించడం జరిగినది ఈ కార్యక్రమానికి హాజరైన మహిళలకు లక్కీ డిప్ ద్వారా బహుమతులు అందజేయడము జరిగినది.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమృత ఆహార పథకం

### ముఖ్య అతిథులుగా గోళ్ళ వరలక్ష్మి గవర్నర్ గని శెట్టి కిరణ్ కుమార్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వి 207.ఏ రీజియన్ పరిధిలోని వాసవి క్లబ్,వాసవి విజన్ క్లబ్,వాసవి వనిత క్లబ్ అన్ని క్లబ్బుల సమన్వయంతో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు అమృతాహార పథకం నిర్వహించారు.ఈ కార్యక్రమం జిల్లా గవర్నర్ అయిన వాసవియన్ గోల్డెన్ స్టార్ గంగిశెట్టి కిరణ్ కుమార్ ఆతిథ్యంలో రీజనల్ చైర్ పర్సన్ నారాయణ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి గోళ్ళ వరలక్ష్మి మాట సహాయంతో వెచ్చ మైథిలి అమెరికావారి కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నందు పదవ తరగతి చదివే సుమారు 1200 మంది పిల్లలకి అల్పాహారం అందించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గాను 150,000 రూపాయలు అందించడం జరిగింది. ఈ మొత్తం కార్యక్రమం అమృతహారం ప్రోగ్రామ్ ఇన్చార్జెస్ వేముల పిచ్చిరావు మరియు పాలువాది ఆనంద్ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి వాసవి క్లబ్ ప్రెసిడెంట్ గాజులపల్లి ప్రసాద్ ,సెక్రెటరీ పాదర్తి హరిబాబు గ, సీనియర్ నాయకులు దోగిపర్తి బాబు పాలువాది శ్రీనివాసులు , విజన్ క్లబ్ ప్రెసిడెంట్ లింగం పూర్ణచంద్ర రావు సెక్రటరీ మోటపోతుల కిషోర్ ,ట్రెజరర్ దారా సుబ్బారావు సీనియర్ నాయకులు వెలుగూరి వెంకటేశ్వర్లు వనిత క్లబ్ సెక్రటరీ కళ్యాణి ట్రెజరర్ లక్ష్మీ దుద్యాల శ్రీదేవి ,సింగరి కళావతి వేముల మల్లీశ్వరి, యక్కలి సుబ్బలక్ష్మి తదితర నాయకులు హాజరయ్యారు. కార్యక్రమం అనంతరం మహిళా దినోత్సవ సందర్భం పురస్కరించుకొని వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ మల్టిపుల్ వైస్ ప్రెసిడెంట్ గోళ్ళ వరలక్ష్మి గారిని, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల యొక్క ఇన్చార్జి హెచ్ఎం రేణుక ని, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మల్టిపుల్ సూరే ఉమాదేవి ని , డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ నారాయణం లావణ్య ని సత్కరించడం జరిగింది.

## జిల్లా మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారాచంద్ర బాబునాయుడు వస్తున్న తరుణంలో విధి నిర్వహణలో ఉన్న.జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ వారు మహిళాపోలీ. సిబ్బంది మరియు మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల పట్ల గౌరవం, సమానత్వం, సాధికారతను పెంపొందించటం ఈ దినోత్సవము యొక్క ముఖ్య ఉద్దేశ్యం. మహిళలు స్వశక్తిపై ఆధారపడి సమాజంలో గౌరవనీయమైన స్థానానికి చేరుకోవాలన్నారు. స్త్రీలు తమలోని సహజమైన సృజనాత్మకతను సద్వినియోగం చేసుకోవాలని, అన్ని రంగాలలోనూ రాణించాలని, ఉత్తమ నాయకత్వ లక్షణాలను పెంపొందించు అన్యోన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాక్షించారు.

## 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంక దినకర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురం వచ్చిన 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంక దినకర్‌ను శనివారంన భారతీయ జనతా పా ర్టీ . నా య ్ ం క ్ ం ల ం . మర్యాదపూర్వకంగా కలిసి దృశ్యాలతో బొకే ఇచ్చిఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి పివి.కృష్ణారావు, పట్టణ అధ్యక్షుడు ఫాదర్తి.ఆంజనేయులు,చిన్నయ్య,స సతీష్ కుమార్ సుబ్బారావు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు

## శివాలయంలో మృత్యుంజయ హోమం

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

పట్టణ నడిబొడ్డున వున్న శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శనివారం ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు, విశేషంగా గోపూజ, గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హోమాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈ.ఓ. కే.రామచంద్రా చార్యులు, ఆలయ ఛైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి, పాలక మండలి సభ్యులు, అర్చక స్వాముల బృందం పాల్గొన్నారు.



## మహిళలు స్వయంగా ఎదగడం ద్వారా సమాజంలో ఒక గుర్తింపు ఏర్పడుతుంది - ఆర్డీవో సాయిశ్రీ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు

మహిళలు స్వయంగా ఎదగడం ద్వారా సమాజంలో ఒక గుర్తింపు ఏర్పడుతుందని జమ్మలమడుగు ఆర్డీఓ ఆదిమూలం సాయిశ్రీ తెలిపారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ప్రొద్దుటూరు పట్టణంలోని పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ మరియు సంస్కృతి స్వచ్ఛంద సేవా సంస్థ, వికసిత ఫౌండేషన్,ఆధ్వర్యంలో మహిళా వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఎదగడానికి స్వశక్తితో కృషి చేయాలని వివరించారు. ఝాన్సీ లక్ష్మీబాయి, సరోజినీ నాయుడు, రాణి రుద్రమదేవి, కల్పనా చావ్లా తదితర నారీమణులు చరిత్రలో నిలిచిపోయారని వెల్లడించారు. ప్రొద్దుటూరు డిఎస్పి భావన మాట్లాడుతూ స్త్రీలు సమాజంలో మంచి గుర్తింపు సాధించడానికి చదువు ఒక విలువైన అస్త్రంగా వినియోగించుకోవాలి అని తెలిపారు. ఉన్నతమైన



చదువులు చదవడం ద్వారా మహిళలకు మంచి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. చదువును నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు పిల్లలను ప్రోత్సహించాలని సూచించారు. అసిస్టెంట్ కమిషనర్ స్టేట్ టాక్సస్ షేక్ సుమయ మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడుల పైన ప్రతి ఒక్కరు స్పందించి మార్పు వచ్చే విధంగా కృషి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. ట్రైనీ డిఎస్పి భవాని మాట్లాడుతూ సమాజంలో లింగ భేదాలు లేకుండా ఆడపిల్లలను పెంచినప్పుడు సరైన మహిళా సమాజం ఏర్పడుతుందని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో పని చేయడం ద్వారా తమకు ఒక నమ్మకం ఏర్పడుతుందని అన్నారు.ఒంటేరు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహిళలు ప్రస్తుత సమాజంలో వంటింటికి పరిమితం కాకుండా బయట ప్రపంచంలోకి రావాలని పిలుపునిచ్చారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని వివిధ సామాజిక, సేవా రంగాలలో విశిష్ట సేవలు అందించిన పలువురు మహిళలకు మెమెంటోలు అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ సభ్యుడు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి , వికసిత ఫౌండేషన్ ఛైర్మన్ శూలం లక్ష్మీదేవి సెక్రటరీ శూలం ప్రసాద్, సావిత్రి నెహ్రూ యువ కేంద్రా సభ్యులు భారతి రజియా రవి డాన్సర్ మహి తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో ఎంవోయులు కుదుర్చుకోవడంతో పాటు పలు పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది. వాటి వివరాలు.సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ విభాగంలోఅవకాశాలు, స్వయంఉపాధి, ఆర్థిక వెసులుబాటు కల్పించి లక్ష మంది మహిళా ఎంట్రప్రెన్యూర్‌లను తీర్చిద్దే తీర్చిదిద్దేందుకు నడుం బిగించింది. దీనికి సంబంధించి బ్రోచర్‌ను విడుదల చేసింది. మెప్మాలో 30 వేల మంది, 10 వేల మంది మహిళలను రాపిడో, 4 వేల మంది స్వయం ఉపాధి పథకాల్లో, 4 వేల మందిని కేంద్ర ప్రాయోజిత పథకాల్లో, 4 వేల మందిని పర్యాటక అనుబంధ రంగాల్లో, 4 వేల మంది తృప్తి హోటల్స్ స్థాపన, 2 వేల మంది స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లో, మరో 2 వేల మందికి టిడ్కో జీవనాధారం కేంద్రాలను ఏర్పాటుచేస్తారు.వ్యవసాయాధిరిత, మ్యాను ఫ్యాక్చరింగ్ యూనిట్స్, సర్వీస్ సెక్టార్, వ్యాపారాల్లో మహిళలకుజీవనోపాధికల్పించేందుకు ప్రభుత్వం తీకపప్రణాళిక సిద్ధం చేసింది. ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు 2025-26 సంవత్సరానికి యాక్షన్ ప్లాన్‌ను విడుదల చేసింది.మహిళలు, పిల్లల భద్రతే లక్ష్యంగా శక్తి టీమ్స్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ శక్తి టీమ్స్ బహిరంగ ప్రదేశాల్లో మహిళలు, పిల్లలపై వేధింపులు అరికట్టడం,



నేరాలనునిరోధించడం, తక్షణ సాయం అందించి వారికి రక్షణ కవచంగా నిలిచేలా పని చేస్తారు. . చేనేత రథా లను ముఖ్యమంత్రి ప్రారంభించారు. వీటి ద్వారా చేనేత చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. ప్రతి జిల్లాకు ఒక్కో వ్యానును రూ.60లక్షలు ఖరీదుదో అందిస్తుంది. దాని ద్వారా చేనేత ఉత్పత్తుల విక్రయం మరింత సులభంఅవుతుంది.ఈసందర్భంగా ఒక్కో చేనేత మహిళకు 36 చీరలు నేసే నూలును ఉచితంగా పంపిణీ చేశారు. 1.50 లక్షల మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లుపంపిణీ. కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ, మిషన్లు పంపిణీ చేయనున్నారు.

"మహిళలకు మహిళల కోసం మహిళల చేత" కార్యక్రమంలో భాగంగా ఎన్డీసీ వేదికగా వావ్ జీని యాప్‌ని ఉపయోగిం చుకుని లక్షకు పైగా డ్వాక్రా ఉత్పత్తులు రికార్డు స్థాయిలో రూ.5.13 కోట్లకు రికార్డు స్థాయిలో విక్రయించారు.



ఇందుకు సాధించిన గిన్నిస్ రికార్డుని ముఖ్యమంత్రికి అందజేశారు.7,471 మంది పట్టణ పేద మహిళలకు 645.52 కోట్ల బ్యాంకు రుణాలను పంపిణీ చేశారు. ఒక్కో మహిళకు సుమారు రూ.50 వేల నుంచి రూ.2 లక్షల దాకా రుణం అందుతుంది.రాష్ట్రంలోని 55,607 మంది అంగన్వాడీ వర్కర్లకు, 48,909 మంది హెల్పర్లకు మేలు చేకూర్చేలా మహిళా దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి గ్రాట్యూటీ అమలును ప్రకటించారు. దీని ద్వారా ఒక్కో అంగన్వాడీ వర్కర్ రూ.1.79 లక్షల నుంచి రూ.2.32 లక్షల వరకు, హెల్పర్లకు రూ.1.09 లక్షల నుంచి రూ.1.41 లక్షల వరకు లబ్ధికలుగుతుంది. దీని అమలుకు ప్రభుత్వంపై ఏటా రూ.17.73 కోట్ల భారం పడుతుంది. 15. ఆశా వర్కర్లు ఎప్పటి నుంచో కోరుతున్న గ్రాట్యూటీని సీఎం ఈ సందర్భంగా అమలు చేశారు. 2024 జూన్ నుంచి ఇప్పటి వరకు రిటైర్డ్ అయిన, మరణించిన ఆశా వర్కర్లకుగ్రాట్యూటీఅమలవుతుంది.

## అసెంబ్లీ సాక్షిగా అసత్యాలు వల్లిస్తున్న ఎమ్మెల్యే - మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

అసెంబ్లీ సాక్షిగా ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అసత్యాలు వల్లిస్తున్నారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో జగనన్న ఇళ్ల పేరుతో తమ ప్రభుత్వం రామేశ్వరం, మీనాపురం, బొల్లవరం అనే 3 చోట్ల 476 ఎకరాల 6 సెంట్ల భూమి కొనుగోలు చేసి రైతులకు నేరుగా 162,53,46,033 రూపాయల 60 పైసలను అందించిందని, కానీ ఈ



భూములను తాను రైతుల నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్రభుత్వానికి అధిక ధరలకు అమ్మానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి గతంలో ఆరోపించడంతో పాటు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ద్వారా విజిలెన్స్ విచారణ కూడా చేయించారని, విజిలెన్స్ వారు నేరుగా భూములు ప్రభుత్వానికి విక్రయించిన 200 మంది రైతులను నేరుగా విచారించి తాను ఎటువంటి పొరబాటు చేయలేదని తేల్చినా కూడా ఎమ్మెల్యే విశ్రమించకా తనపై బురదజల్లే యోచనతో, ప్రజల ముందు తనను దోషిని చేసే దురుద్దేశముతో తిరిగి అసెంబ్లీ సాక్షిగా తాను 700 కోట్ల రూపాయల అవినీతికి పాల్పడినట్లు తెలిపారని వివరించారు. అసలు మొత్తం ఈ భూముల మొత్తం విక్రయ మొత్తమే 162 కోట్ల రూపాయలు అయితే 700 కోట్ల రూపాయల అవినీతి చేయడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఆయన అవివేకం చూస్తే నవ్వొస్తోందన్నారు. తనపై బురదజల్లేందుకు ప్రయత్నించడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఛైర్మన్ జేష్టాది శారద, ఎంపిపి శేఖర్ యాదవ్, మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, మన్నె సత్యం, నాగేంద్ర, సుబ్బారెడ్డి, సోములవారిపల్లె పంచాయతీ వార్డు మెంబర్ గోటూరు వెంకటేష్, వైసీపీ నియోజకవర్గ బిసి అధ్యక్షుడు భీమునిపల్లె నాగరాజు, ప్రచార కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే సమాజ అభివృద్ధి బద్వేలు ఎమ్మెల్యే దాసరి సుధ,మాజీ ఎమ్మెల్యే కమలమ్మ

ప్రజాభూమి పోరుమామిళ్ళ :

మహిళా సాధికారతతోనే సమాజం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధ,మాజీ ఎమ్మెల్యే పి.ఎం.కమలమ్మ పేర్కొన్నారు.శనివారం ఎస్టీయు కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు జిల్లా మహిళా కమిటీ కన్వీనర్ పి.జె.పి. కవిత అధ్యక్షతన అంతర్జాతీయ మహిళా దినోత్స వంను ఘనంగా నిర్వహించడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సుధ,కమలమ్మలు మాటా ్లడుతూ అనాదిగా మహిళలు ఆంక్షలు, కట్టుబాట్లు, మూఢ నమ్మకాలను తట్టుకుని అవని నుండి అంతరిక్షం దాకా ఎదిగారని,ప్రతి రంగంలో మహిళలు పురుషులకు ధీటుగా రాణిస్తున్నారు అని తెలియచేస్తూ,చట్టాలు ఎన్ని ఉన్నా మహిళల మీద అకృత్యాలు మాత్రం ఆగడం లేదన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి.విజయజ్యోతి, కాశినాయన ఎంఇవో నిర్మల మాట్లాడుతూ చంద్రునిపైకి



మనిషి అడుగుపెడుతున్న నేటి కాలంలో కూడా ఇంకనూ కొంతమంది మహిళలు రాజకీయాలలో వివక్షతకు గురవుతున్నారన్నారు. రాజకీయాలలో మహిళలు మరింత రాణించేలా ప్రభుత్వాలు చొరవచూపాలన్నారు. నవ సమాజం నిర్మితమవాలంటే మహిళలతోనే సాధ్యమన్నారు.. .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులతో పాటు,బి.కోడూరు ఎంపీపి చెన్నమ్మ, పోరుమామిళ్ల మాజీ జడ్పీటిసి శారదమ్మ, మాజీ ఎంపిపి ఈశ్వరమ్మ,ఎంపిటిసి పుష్పలత,టేకూరుపేట వైద్యురాలు, వివేకానంద సేవాశ్రమం నిర్వాహకురాలు రామతులసి, ఆగ్నేసమ్మ ఆసరా ఫౌండేషన్ నిర్వాహకులు, అంగన్వాడీ వర్కర్లు, మహిళా పోలీసులు, సీఆర్పీలు, గ్రామసచివాలయ ఉద్యోగులు, పంచాయితీ పారిశుధ్య కార్మికులందరినీ శాలువా, పూలమాలలు, బహుమతులతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధానకార్యదర్శులు ఇలియాస్ భాషా,సంగమేశ్వర రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, బాలగంగిరెడ్డి,జిల్లా ఆర్థిక కార్యదర్శి రామమోహన్, రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ సుబ్రమణ్యం,రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి,రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి,కోకన్వీనర్ రమణ,జిల్లామహిళాకమిటీ కోకన్వీనర్ సౌజన్య,సీనియర్ నాయకులు,జిల్లాకార్యవర్గ సభ్యులు కలసపాడు, కాశినాయన, బి.కోడూరు,పోరుమామిళ్ల మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రతి ఒక్క మహిళా సమయస్ఫూర్తితో ముందుకు నడవాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

ప్రతి ఒక్క మహిళా ధైర్యం, సహనం, సమయస్ఫూర్తితో ముందుకు నడవాలని ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎన్జీవో హోమ్ లో ప్రొద్దుటూరు తాలూకా పరిధిలోని మహిళా ఉద్యోగులు బారి ఎత్తున పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ సురేఖ, ఎన్జీవో ప్రెసిడెంట్ రఘురామిరెడ్డి పాల్గొన్నారు. అధ్యక్షులుగా మహిళా విభాగం అధ్యక్షురాలు జయమ్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమం అంతటికి ముందు ఉండి నడిపించిన రఘురామిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. తదుపరి ముఖ్య అతిథి డాక్టర్ సురేఖ మాట్లాడుతూ ప్రతి ఒక్క మహిళా ధైర్యం, సహనం, సమయస్ఫూర్తితో ముందుకు నడిచి సమస్యలు సాధించు కోవాలని కోరారు. తదుపరి రఘురామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి మహిళా ఉద్యోగిని ఏదైనా సమస్య వచ్చినప్పుడు నిరుత్సాహం చెందకుండా ధైర్యంగా ముందుకు వస్తే తాము కూడా సహాయం అందిస్తామని, మహిళలు అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



తెలిపారు. తదుపరి మహిళావిభాగం కన్వీనర్ రషియా బేగం, ఎన్జీవో వైస్ ప్రసిడెంట్ జయంతి కుమారి, ఎన్జీవో కార్యదర్శి రామ సుబ్బయ్య మాట్లాడారు. అనంతరం ముఖ్య అతిథి సురేఖ, మహిళా విభాగం ఛైర్మన్ జయమ్మ, జయంతి లను ఎన్జీవో సభ్యులు సన్మానించారు. అనంతరం కృతజ్ఞతగా మహిళా విభాగం సభ్యురాలు రఘు రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో సహ అధ్యక్షులు సదాశివ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ లు మధు, శివ రామానుజ, నాగరాజు , ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రభంజన, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఉమా మహేశ్వర రెడ్డి , ఆయుష విభాగం మహేష్, మహిళా జాయింట్ సెక్రటరీ సంధ్య రాని పాపిరెడ్డి,నాయక్,ప్రభాకర్, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు, రాజు పాలెం, కామనూరు, ప్రొద్దుటూరు టౌన్ మహిళా ఉద్యోగులు పెద్ద యెత్తున పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677